www.bhadradrinews.com

భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily

15 ఏళ్ల ట్రాఫిక్ సమస్యకు తెర..



3 లో..

మావోయిస్టుల ఆయుధ డంపులపై

పోలీసుల మెరుపుదాడి?



7 లో..

హైదరాబాద్, సంపుటి : 4 సంచిక: 290, బుధవారం 18-11-2026 ఎడిటర్ : చెంగపొంగు సైదులు పేజీలు : 6 వేల : 5

Published from Khammam,Circulated by Hyderabad, Karimnagar, adilabad, Nizamabad, Warangal, Nalgonda, Mahabubnagar, Khammam



తెలంగాణ పోలీసు శాఖలో డీఎస్పీల పదోన్నతుల సమస్యకు పరిష్కారం

- 1991, 1995, 1996 బ్యాచ్‌ల అధికారులకు ఊరట
- సీనియారిటీ, న్యాయపరమైన అంశాలపై కమిటీ కసరత్తు
- పదోన్నతుల ప్రతిపాదనలకు ఏకగ్రీవ ఆమోదం

హైదరాబాద్, నవంబర్ 17

తెలంగాణ పోలీసు శాఖలో 1991, 1995, 1996 బ్యాచ్‌లకు చెందిన డీఎస్పీలు, అదనపు ఎస్పీలుగా పనిచేస్తున్న అధికారుల దీర్ఘకాలిక పదోన్నతుల సమస్య పరిష్కార దిశగా ముందడుగు

మిగతా 2 లో..



సమ్మక్క సాగర్ బ్యారేజీకి నిరభ్యంతర పత్రం ఇవ్వండి

- సీఎం రేవంత్‌రెడ్డి
- ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయికి విజ్ఞప్తి
- రాయ్‌పూర్‌లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి సమావేశం
- ఐఐటీ ఖరగ్‌పూర్ అధ్యయనంలో 33 ఎకరాల ముంపు అంచనా
- నిరభ్యంతర పత్రం ప్రక్రియ త్వరగా పూర్తి చేస్తామని ఛత్తీస్‌గఢ్ హామీ

రాయ్‌పూర్, నవంబర్ 17

ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద గోదావరి నదిపై నిర్మించిన సమ్మక్క సాగర్ బహుళ ప్రయోజనాల బ్యారేజీకి వెంటనే నిరభ్యంతర పత్రం జారీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయిని కోరారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి రాయ్‌పూర్‌లో ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సమ్మక్క సాగర్ ప్రాజెక్టు వివరాలను వెల్లడించి, బ్యారేజీలో నీటిని నిల్వ చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై విష్ణుదేవ్ సాయి సానుకూలంగా స్పందించి, నిరభ్యంతర పత్రం జారీ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలంగాణ ప్రభుత్వం వెల్లడించింది. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణలో నీటి అవసరాలు పెరిగే అవకాశముందని రేవంత్‌రెడ్డి వివరించారు. కరువు ప్రభావిత, వెనుకబడిన, గిరిజన ప్రాంతాల్లో సాగు, తాగునీటి అవసరాలు తీర్చేందుకు సమ్మక్క సాగర్ బ్యారేజీ కీలకమని తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించిన మిగిలిన అనుమతుల విషయంలోనూ ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం సహకరించాలని కోరారు. బ్యారేజీ నిర్మాణం పూర్తయినందున ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని

మిగతా 2 లో..

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

- మంత్రి వివేక్ వెంకటస్వామి
- మందమర్రిలో కొత్త చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ
- రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షలకు పైగా కొత్త పింఛన్లు మంజూరు
- చెన్నూరు నియోజకవర్గంలో 800 కోట్లతో అభివృద్ధి పనులు
- ఇందిరమ్మ ఇళ్లు, ఆసుపత్రులు, విద్యాసంస్థల ఏర్పాటుకు చర్యలు

మందమర్రి, నవంబర్ 17

పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించడమే లక్ష్యమని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. మందమర్రి మండలం గద్దెరాగడిలో క్యాతన పల్లి, మందమర్రి మున్సిపాలిటీలతో పాటు మందమర్రి మండలానికి చెందిన లబ్ధిదారులకు కొత్తగా మంజూరైన చేయూత పింఛన్ల పత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఏళ్ల తరబడి పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులకు

మిగతా 2 లో..



కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి కుంటుపడింది



- తెలంగాణ భవన్‌లో మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్‌చాట్
- సోనియా గాంధీ ఆత్మకథలో తెలంగాణ ప్రస్తావనపై ప్రశ్న
- మూడేళ్ల పాలనలో సాధించిన ప్రగతిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- భారత్ సమ్మిట్‌తో రాష్ట్రానికి ప్రయోజనం కలగలేదని విమర్శ

హైదరాబాద్, నవంబర్ 17

కాంగ్రెస్ ప్రభుత్వ మూడేళ్ల పాలనలో తెలంగాణకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై పలు ఆరోపణలు చేశారు. ఎన్నికల ముందు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. ఎన్నికల సమయంలో అభయహస్తం పేరుతో భరోసా కల్పించి, అధికారంలోకి వచ్చాక ప్రజలకు రిక్తహస్తం చూపించిందని వ్యాఖ్యానించారు. అన్ని వర్గాల ప్రజలకు రంగుల కలలు చూపించి మోసం చేశారని ఆరోపించారు.

సోనియా గాంధీ ఆత్మకథలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడంపై కేటీఆర్ ప్రశ్నలు సంధించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, ఉద్యమం వంటి అంశాలకు ఆత్మకథలో చోటు ఎందుకు కల్పించలేదని నిలదీశారు. తెలంగాణ పట్ల సోనియా గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి నిజమైన ప్రేమ లేదనే విషయం దీనితో స్పష్టమవుతోందని వ్యాఖ్యానించారు. తెలంగాణ కోసం ప్రజలు చేసిన పోరాటాన్ని గుర్తించకుండా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని విమర్శించారు. రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమానికి సంబంధించిన అంశాలను విస్మరించడం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచినట్లేనని అన్నారు.

గాంధీ కుటుంబాన్ని ప్రసన్నం చేసుకోవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. గాంధీలకు బాడీగార్డులా ముఖ్యమంత్రి ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ఆత్మగౌరవం కోసం పోరాడిన గడ్డపై పాలకులు గులాములా వ్యవహరించడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా, రాష్ట్ర గౌరవానికి భంగం కలిగించేలా కాంగ్రెస్ నాయకత్వం వ్యవహరిస్తోందని అన్నారు. తెలంగాణ అభివృద్ధి దిశగా ముందుకు సాగాల్సిన సమయంలో పాలనలో ఆశించిన పురోగతి కనిపించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో పెట్టుబడుల పరిస్థితిపై ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్

మిగతా 2 లో..

ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులకు తీవ్ర నష్టం

- నిజాంపేటలో రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న మాజీ మంత్రి హరీశ్ రావు
- దొడ్డు వడ్లకు గిట్టుబాటు ధర లేక ప్రైవేటు వ్యాపారుల దోపిడీ
- పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్
- రైతు భరోసా, బీమా, త్రాగునీటి సమస్యలపై ప్రభుత్వానికి ప్రశ్నలు



నిజాంపేట, నవంబర్ 17

రాష్ట్రవ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సకాలంలో ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభా పక్ష ఉపనేత హరీశ్ రావు ఆరోపించారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేటలో ఆయన రైతులను కలిసి ధాన్యం కొనుగోళ్ల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్న అనంతరం మీడియాతో మాట్లాడారు. నిజాంపేట మండల కేంద్రంలో ఇప్పటివరకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదని, ప్రారంభోత్సవాల సమయంలో కొబ్బరికాయలు కొట్టినా ధాన్యం కొనుగోళ్లు మాత్రం మొదలుకాలేదని విమర్శించారు. ప్రభుత్వ కేంద్రాల్లో కొనుగోళ్లు జరగకపోవడంతో రైతులు ప్రైవేటు వ్యాపారులకు పంటను విక్రయించుకోవాల్సి వస్తోందని తెలిపారు. కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తూ కొందరు రైతులు 20 రోజులుగా ధాన్యాన్ని కల్లాల్లోనే ఉంచుకున్నారని చెప్పారు.

సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.2,600 మాత్రమే చెల్లిస్తున్నారని, ప్రభుత్వం ప్రకటించిన బోనస్ అందక రైతులు నష్టపోతున్నారని హరీశ్ రావు అన్నారు. సన్న వడ్లు సాగు చేయాలని

మిగతా 2 లో..

ఇంటర్ బోర్డు రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

- విద్యార్థుల స్థానికతకు ముప్పు వాటిల్లే ప్రమాదం
- ప్రజాభిప్రాయం తీసుకున్న తర్వాతే మార్పులపై నిర్ణయం
- విద్యా వ్యవస్థ పరిరక్షణకు ఐక్య ఉద్యమం చేపడతామని కల్వకుంట్ల కవిత హెచ్చరిక

హైదరాబాద్, నవంబర్ 17

ఇంటర్మీడియట్ బోర్డును రద్దు చేసి పాఠశాల విద్యలో విలీనం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. సోమాజిగూడలో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇంటర్ బోర్డు రద్దు తెలంగాణ విద్యపై ప్రభావం' రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యారంగ నిపుణులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరైన

మిగతా 2 లో..



సమ్మక్క సాగర్ బ్యారేజీకి నిరభ్యంతర పత్రం ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.
తొలుత ఈ ప్రాజెక్టును కాంతనపల్లి వద్ద నిర్మించాలని ప్రతిపాదించారు. అయితే ఆ ప్రాంతంలో 11,408 ఎకరాల భూమి ముంపునకు గురయ్యే అవకాశం ఉండటంతో పాటు 17 ఆదివాసీ గ్రామాలు ప్రభావితమయ్యే పరిస్థితి ఏర్పడింది. భద్రత, మౌలిక సదుపాయాలపైనా ప్రభావం పడే అవకాశం ఉందని గుర్తించారు. దీంతో ముంపు సమస్యను తగ్గించేందుకు బ్యారేజీ నిర్మాణ ప్రాంతాన్ని తుపాకులగూడెంకు మార్చినట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాంతంలో ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఛత్తీస్‌గఢ్‌లో సుమారు 33 ఎకరాలు మాత్రమే ముంపునకు గురవుతాయని ఐఐటీ ఖరగ్‌పూర్ అధ్యయనంలో తేలినట్లు తెలిపారు. భారీ వరదల సమయంలోనూ ప్రభావిత ప్రాంతం వంద ఎకరాలకు మించదని పేర్కొన్నారు.
ప్రాజెక్టు అధ్యయనం కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కోరిన మేరకు తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్‌లోనే రూ.9.883 కోట్లను చెల్లించింది. ఐఐటీ ఖరగ్‌పూర్ తన అధ్యయన నివేదికను జూలై 30న ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి సమర్పించింది. తుపాకులగూడెం వద్ద నిర్మించిన సమ్మక్క సాగర్ బ్యారేజీ పూర్తిస్థాయి నీటిమట్టం +83 మీటర్లుగా నిర్ణయించగా, నిల్వ సామర్థ్యం 6.94 టీఎంసీలుగా ఉంది. ఛత్తీస్‌గఢ్‌లో భూసేకరణ, పరిహారం, పునరావాసానికి అవసరమైన నిధులను నిబంధనల ప్రకారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.
గోదావరి జలాలను వినియోగించుకుని రాష్ట్రంలోని కరువు ప్రభావిత, వెనుకబడిన, గిరిజన ప్రాంతాల అవసరాలు తీర్చడమే సమ్మక్క సాగర్ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమని ముఖ్యమంత్రి తెలిపారు. బ్యారేజీలో నీటిని నిల్వ చేసుకునేందుకు అవసరమైన నిరభ్యంతర పత్రాన్ని వెంటనే జారీ చేయాలని మరోసారి కోరారు. ప్రాజెక్టుకు సంబంధించిన మిగిలిన అనుమతుల మంజూరులోనూ సహకరించాలని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశారు. నిరభ్యంతర పత్రం ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని విష్ణుదేవ్ సాయి హామీ ఇచ్చినట్లు తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది.

కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి కుంటుపడింది

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ మూడేళ్లలో ఎన్ని పెట్టుబడులు వచ్చాయి, వాటి ద్వారా ఎన్ని పరిశ్రమలు ఏర్పాటయ్యాయి, ఎంతమందికి ఉపాధి లభించిందనే వివరాలను ప్రజల ముందుంచాలని కోరారు. తెలంగాణ రైజింగ్ అని ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోందని, వాస్తవ పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉందని వ్యాఖ్యానించారు. రాష్ట్రం అభివృద్ధి చెందడం లేదని, తెలంగాణ రైజింగ్ కాదు.. తెలంగాణ ఫాలింగ్ అని విమర్శించారు. పెట్టుబడులపై ప్రకటనలకు పరిమితం కాకుండా వాస్తవ గణాంకాలను వెల్లడించాలని సూచించారు. భారత్ సమ్మిట్ నిర్వహణ వల్ల తెలంగాణ ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని కేటీఆర్ అన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడే వేదికగా కాకుండా రాజకీయ సమ్మిట్‌గా మారిందని విమర్శించారు. రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు తీసుకొచ్చే కార్యక్రమాలు చేపట్టాల్సిన ప్రభుత్వం ప్రచారానికే ప్రాధాన్యత ఇస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో సాధించిన అభివృద్ధి, పెట్టుబడుల వివరాలను ప్రజలకు వెల్లడించాలని, ఇచ్చిన హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఇంటర్ బోర్డు రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రతిపాదన వల్ల విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను కవిత ప్రస్తావించారు. 55 ఏళ్లుగా కొనసాగుతున్న వ్యవస్థను ఏకపక్షంగా రద్దు చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు.
ఇంటర్ బోర్డు రద్దు వల్ల తెలంగాణ విద్యార్థులకు స్థానికత అంశంలో నష్టం జరిగే ప్రమాదం ఉందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. తొమ్మిదో తరగతి నుంచి పన్నెండో తరగతి వరకు నిర్వహించే విద్యాసంస్థలకు అనుమతులు ఇస్తే ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు అక్కడ అడ్మిషన్లు తీసుకుని తెలంగాణలో పరీక్షలు రాసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. దీనివల్ల స్థానిక విద్యార్థుల ప్రయోజనాలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఉత్తర భారతదేశానికి చెందిన విద్యా సంస్థలు కూడా తెలంగాణలోకి వస్తున్నాయని, వాటిలో స్థానికులకు తగిన అవకాశాలు లభించడం లేదని విమర్శించారు. ఈ నిర్ణయం అమలైతే విద్యార్థుల భవిష్యత్తుపై ఎలాంటి ప్రభావం ఉంటుందో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.
ఇంటర్ బోర్డును పాఠశాల విద్యలో కలపడం వల్ల ప్రయోజనం ఉంటుందనే దానికి ఆధారాలు చూపించాలని కవిత డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన ప్రయోగం ఆశించిన ఫలితాలను ఇవ్వలేదని, మహారాష్ట్రలో పదో తరగతి, ఇంటర్మీడియట్ బోర్డులు కొనసాగుతున్నాయని ఉదహరించారు. కేరళలో విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి దాదాపు పదేళ్లపాటు దశలవారీగా సమయం తీసుకున్నారని గుర్తుచేశారు. తెలంగాణలోనూ తొందరపాటు నిర్ణయాలకు బదులుగా విద్యారంగ నిపుణులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, ఇతర భాగస్వాములతో చర్చించాలని సూచించారు. బిల్లు తీసుకొచ్చే ముందు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి, ప్రతి జిల్లాలో సంబంధిత పత్రాలను అందుబాటులో ఉంచాలని కోరారు.
ప్రభుత్వ విద్యాసంస్థల్లో ముందుగా మౌలిక సదుపాయాలు మెరుగుపరిచి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల వైపు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కవిత అన్నారు. ఇంటర్ బోర్డు రద్దు చేస్తే జూనియర్ అధ్యాపకుల పరిస్థితి ఏమిటనే ప్రశ్నను లేవనెత్తారు. గతంలోనూ బోర్డు రద్దుపై ప్రకటన వచ్చినప్పుడు అధికారులు అడ్మిషన్లు కొనసాగిస్తామని చెప్పారని, ఇప్పుడు మళ్లీ అదే అంశాన్ని తెరపైకి తీసుకురావడంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యారంగంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో విద్యా వ్యవస్థను ఐసీయూలో ఉంచితే, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటిలేటర్‌పైకి తీసుకువచ్చిందంటూ వ్యాఖ్యానించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన అనేక మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్య ద్వారా ఉన్నత స్థాయికి చేరుకున్నారని, బోర్డు రద్దు వారి అవకాశాలను ప్రభావితం చేయకూడదని పేర్కొన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలతో కలిసి ఐక్య ఉద్యమం చేపడతామని కవిత హెచ్చరించారు. హైదరాబాద్‌కే పరిమితం కాకుండా అన్ని జిల్లాల్లోనూ రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి, ఈ నిర్ణయం వల్ల కలిగే పరిణామాలను ప్రజలకు వివరిస్తామని చెప్పారు. విద్యారంగంలోని లోపాలను ప్రశ్నించే హక్కు ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఉందని పేర్కొంటూ, గతంలో ఇంటర్ విద్యా జేఏసీ ఛైర్మన్ మధుసూదన్‌రెడ్డితో కలిసి సమస్యలను ప్రస్తావించినప్పుడు ముఖ్యమంత్రి బెదిరించే ధోరణిలో మాట్లాడారని ఆరోపించారు. తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

కొత్తగా మంజూరైన చేయూత పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఎంపీ

- **ఎల్లంపేట మున్సిపాలిటీలో పింఛన్ల ప్రాసీడింగ్స్ అందజేత**
- **లబ్ధిదారులకు పత్రాలు పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు**
- **ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్లారెడ్డి హాజరు**



మేడ్చల్, నవంబర్ 17 :
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ సర్కిల్ పరిధిలోని ఎల్లంపేట మున్సిపాలిటీలో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో కలిసి లబ్ధిదారులకు పింఛన్ మంజూరు ప్రొసీడింగ్స్ అందజేశారు. కొత్తగా చేయూత పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు సంబంధిత పత్రాలను ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. పింఛన్ల మంజూరును అధికారికంగా తెలియజేసే ప్రొసీడింగ్స్‌ను అందజేసే కార్యక్రమం స్థానికంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్‌తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు పత్రాలు అందించారు.కార్యక్రమంలో ఎల్లంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీదేవి, వైస్ చైర్‌పర్సన్ రజిత దేవేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా కార్యక్రమానికి హాజరయ్యారు. జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ మనూ చౌదరి కార్యక్రమంలో పాల్గొని పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు సంబంధించిన వివరాలను అధికారుల సమక్షంలో అందజేశారు. ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా చేయూత పింఛన్లు మంజూరైన వారికి ప్రొసీడింగ్స్ పంపిణీ చేయడంలో ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొన్నారు. స్థానిక సంస్థల ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు కూడా హాజరుకావడంతో కార్యక్రమం నిర్వహణ పూర్తయింది.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షలకు పైగా కొత్త పింఛన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. అర్హత ఉన్నప్పటికీ పింఛన్లు అందని వారిని గుర్తించేందుకు మరోసారి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, అర్హులందరికీ పింఛన్లు అందేలా చూస్తామని చెప్పారు.ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలన్నలక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో గత ఏడాది 3,500 ఇళ్లు, ఈ ఏడాది మరో 2,000 ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. ఇప్పటి వరకు 1,800 ఇళ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. మందమర్రి ఏజెన్సీ ప్రాంతంలో భూమి సమస్య పరిష్కారానికి సింగరేణి సంస్థతో చర్చలు జరుపుతున్నామని, ఆరు ఎకరాల స్థలంలో సుమారు 600 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. చెన్నూరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం రూ.800 కోట్లతో వివిధ పనులు చేపట్టినట్లు వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. ఇందులో భాగంగా రూ.100 కోట్లతో తాగునీటి సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. సోమన్‌పల్లిలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, మందమర్రిలో రూ.10 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్య, మౌలిక సదుపాయాల రంగాల్లో నియోజకవర్గానికి అవసరమైన అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. వైద్య సదుపాయాల విస్తరణలో భాగంగా చెన్నూరులో 100 పడకల ఆసుపత్రిని త్వరలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. మందమర్రిలో మరో 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కొత్త బొగ్గు గనుల ఏర్పాటుతో స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు మెరుగైన వైద్యం, విద్య, తాగునీటి సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పనులు కొనసాగిస్తున్నట్లు వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని వివేక్ వెంకటస్వామి తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీలేని రుణాల వంటి పథకాలతో పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందించడంతో పాటు చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు. మాటలకే పరిమితం కాకుండా పనుల ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

తెలంగాణ పోలీసు శాఖలో డీఎస్పీల పదోన్నతుల సమస్యకు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

పడింది. వివిధ కారణాలతో చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ అంశంపై డీజీపీ సీవీ ఆనంద్ చొరవ తీసుకున్నారు. ఆయన కృషితో పదోన్నతుల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు మార్గం సుగమమైంది.
గతంలో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో పదోన్నతులకు ఎదురవుతున్న న్యాయపరమైన, పరిపాలనాపరమైన చిక్కులను డీజీపీ వివరించారు. అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనేందుకు సహకరించాలని కోరారు. దీనికి స్పందించిన అధికారులు న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న తమ కేసులను ఉపసంహరించుకున్నారు. డీజీపీ నిర్ణయాలపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, తమకు ప్రతికూలంగా నిర్ణయం వచ్చినా తదుపరి న్యాయపరమైన చర్యలకు వెళ్లబోమని అఫిడవిట్లు సమర్పించారు.
ఈ నేపథ్యంలో డీజీపీ కార్యాలయం, ఐజీ (పర్సనల్)తో కూడిన కమిటీ గత కొన్ని నెలలుగా పదోన్నతులకు సంబంధించిన అంశాలను పరిశీలించింది. సీనియారిటీ జాబితాలు, వాటిలోని వ్యత్యాసాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను సమగ్రంగా అధ్యయనం చేసింది. అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కోసం వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుని సిఫార్సులు రూపొందించింది. కమిటీ చేసిన సిఫార్సులను డీజీపీ మరోసారి అధికారులతో నిర్వహించిన సమావేశంలో వివరించారు.అందుబాటులో ఉన్న ఖాళీలతో పాటు ప్రతి అధికారి వారీగా ప్రతిపాదించిన పదోన్నతి, అది అమల్లోకి వచ్చే తేదీ వివరాలను వెల్లడించారు. ఈ ప్రతిపాదనలకు అధికారులందరూ ఏకగ్రీవంగా అంగీకారం తెలిపారు. దీంతో చాలాకాలంగా కొనసాగుతున్న ప్రతిష్టంభన తొలగినట్లయింది.
కమిటీ కసరత్తు జరగకపోయి ఉంటే పలువురు అధికారులు పదోన్నతి పొందకుండానే ప్రస్తుత హోదాల్లో పదవీ విరమణ చేయాల్సిన పరిస్థితి ఉండేదని అధికారులు అభిప్రాయపడ్డారు. తాజా సిఫార్సులను ప్రభుత్వానికి నివేదించిన అనంతరం దశలవారీగా పదోన్నతుల ప్రక్రియ చేపట్టనున్నారు. తొలుత 1991 బ్యాచ్ అధికారులతో ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ పరిష్కారానికి సహకరించిన అధికారులను డీజీపీ అభినందించారు.

ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులకు తీవ్ర నష్టం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం చెప్పిన మాటలు నమ్మి పంట వేసిన రైతులకు ఇప్పుడు గిట్టుబాటు ధర దక్కడం లేదని విమర్శించారు. నల్గొండ, నిజామాబాద్ జిల్లాల నుంచి కూడా రైతులు ఫోన్ చేసి తమ సమస్యలను వివరిస్తున్నారని పేర్కొన్నారు. ఆయా జిల్లాల్లో క్వింటాల్ ధాన్యాన్ని రూ.2,600 నుంచి రూ.2,700 మధ్యే విక్రయించాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారని తెలిపారు. దొడ్డు రకం వడ్లను కొనుగోలు చేసేవారు లేకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారని, వారు క్వింటాల్‌కు సుమారు రూ.2,200 మాత్రమే చెల్లిస్తున్నారని ఆరోపించారు. దీనికి తోడు క్వింటాల్‌కు పది కిలోల వరకు తరుగు తీస్తుండటంతో రైతులకు మరింత నష్టం జరుగుతోందన్నారు. దొడ్డు వడ్లను ఎలాంటి కోతలు, తరుగు లేకుండా కొనుగోలు చేయాలని, సన్న వడ్ల బోనస్‌కు సంబంధించి ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు.
రైతు భరోసా పథకం అమలులో ప్రభుత్వం మూడు విడతలు ఎగ్గొట్టిందని, రుణమాఫీ హామీని కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని హరీశ్ రావు విమర్శించారు. యాసంగి రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఇటీవల రైతు భరోసా డబ్బులు జమ అయినట్లు కొందరికి సందేశాలు వచ్చాయని, బ్యాంకులకు వెళ్లి విచారిస్తే అవి నకిలీ సందేశాలని చెబుతున్నారని రైతులు తనకు వివరించినట్లు తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయినా ఇప్పటివరకు నష్టం అంచనాలు పూర్తి చేయలేదని ఆరోపించారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.5 వేల చొప్పున సహాయం అందిస్తున్నారని ప్రస్తావించారు. తెలంగాణలోనూ పంటలు కోల్పోయిన రైతులను గుర్తించి తక్షణమే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేల చొప్పున సహాయం అందించిందని గుర్తుచేశారు.
నారాయణఖేడ్ ప్రాంతంలో త్రాగునీటి సమస్య కూడా ఉందని, మెగ్యానాయక్ తండాలో మిషన్ భగీరథ నీరు రావడం లేదని స్థానికులు తనకు తెలిపినట్లు హరీశ్ రావు వెల్లడించారు. ప్రజలకు త్రాగునీరు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. నల్లవాగు, నిజాంసాగర్‌లో నీరు అందుబాటులో ఉన్నందున అవసరమైన చర్యలు చేపట్టి నీటిని ఎత్తిపోసి గ్రామాలకు సరఫరా చేయాలని కోరారు. నారాయణఖేడ్‌తో పాటు మహబూబ్‌నగర్ ప్రాంతాల నుంచి ప్రజలు వలస వెళ్తున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు, ప్రజల జీవన పరిస్థితులపై ప్రభుత్వం దృష్టి సారించాలని అన్నారు. అమలు కాని పథకాలకు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ పేర్లు పెట్టడం కంటే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, పథకాలు అమలు చేయలేకపోతే వాటికి ముఖ్యమంత్రి పేరు పెట్టుకోవాలని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.రైతు బీమా ప్రీమియం చెల్లింపులు సక్రమంగా జరగకపోవడంతో రైతులు మరణించిన సందర్భాల్లో వారి కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని హరీశ్ రావు ఆరోపించారు.కొత్త బీమా పథకం ఎప్పుడు అమలవుతుందో తెలియదని, ముందుగా ఇప్పటికే ఉన్న రైతు బీమాను సక్రమంగా అమలు చేయాలని కోరారు. కొత్త బీమా ఒక్క ఇంటికి ఒకరికే వర్తిస్తుందని చెబుతున్నారని, దాని వల్ల రైతు కుటుంబాలకు ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటివరకు మరణించినట్లు పేర్కొంటున్న మూడు వేల మంది రైతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఆ నిధులను కూడా విడుదల చేయాలని అన్నారు.రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా ప్రకటనలతో సరిపెట్టడం వల్ల ప్రయోజనం ఉండదని విమర్శించారు.



15 ఏళ్లీ ట్రాఫిక్ సమస్యకు తెర..

- రైల్వే భూముల అప్పగింత పూర్తి

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 17 (భద్రాద్రి న్యూస్) : పట్టణ ప్రజలను ఏళ్లుగా వేధిస్తున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కీలక ముందడుగు పడింది. కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుంచి హేమచంద్రాపురం వెళ్లే ప్రధాన రహదారి విస్తరణకు అవసరమైన రైల్వే భూములను రెవెన్యూ శాఖకు అప్పగించే ప్రక్రియ పూర్తయింది. సుమారు 15 నుంచి 16 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్య పరిష్కారానికి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోగా, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సమన్వయ సహకారం అందించారు. మంగళవారం రైల్వే స్టేషన్ వద్ద ఎంపీ సమక్షంలో భూముల అప్పగింత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. కొత్తగూడెం పర్యటనకు వచ్చిన సమయంలో స్థానికులు హేమచంద్రాపురం రోడ్డు విస్తరణ సమస్యను తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. అప్పటి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సహకారంతో భూముల సర్వే, మార్కెట్ విలువ నిర్ధారణ, ప్రతిపాదనల రూపకల్పన చేపట్టినట్లు వివరించారు. దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులతో చర్చలు జరిపి భూముల మార్పిడికి అంగీకారం సాధించినట్లు పేర్కొన్నారు. భూముల మార్పిడిలో భాగంగా కొత్తగూడెంలో రైల్వే శాఖకు చెందిన సుమారు 5,500 చదరపు గజాల భూమిని రోడ్డు విస్తరణ కోసం రెవెన్యూ శాఖకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. దీనికి ప్రతిగా ఖమ్మం పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన సుమారు 4,500 చదరపు గజాల భూమిని రైల్వే శాఖకు కేటాయించనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సహకారంతో ప్రభుత్వ అనుమతులు, భూముల మార్పిడి ప్రక్రియ ముందుకు సాగిందన్నారు. మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ.. హేమచంద్రాపురం రోడ్డు విస్తరణ పట్టణ ప్రజల చిరకాల ఆకాంక్ష అని పేర్కొన్నారు. భూముల సమస్య పరిష్కారమైన నేపథ్యంలో త్వరలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే సుమారు కోటి రూపాయలతో సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టినట్లు వివరించారు. కొత్తగూడెం పట్టణంలో రైల్వే లైన్‌కు ఈ వైపున ఉన్న ఐదు ప్రధాన రహదారులను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. సూర్య ప్యాలెస్



నుంచి ఎస్పీ కార్యాలయం వరకు, గణేష్ టెంపుల్ నుంచి ప్రగతి వన్ నగర్ వరకు రహదారుల విస్తరణ, ఆధునిక లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. పట్టణాన్ని మెరుగైన మౌలిక సదుపాయాలతో ఆధునిక వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ పేరును కొత్తగూడెంగా మార్చేందుకు కూడా ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీఓ మధు, తహసీల్దార్ పుల్లయ్య, రైల్వే రీజినల్ ఇంజనీర్ శశాంక్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రసన్న కుమారి, సీపీఐ నాయకులు సబీర్ పాషా, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

యూత్ డిక్లరేషన్ హామీలు వెంటనే అమలు చేయాలి

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 17 (భద్రాద్రి న్యూస్) :
యూత్ డిక్లరేషన్ పేరుతో యువతకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విమర్శించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్‌ను కలిసి నిరుద్యోగ యువత, విద్యార్థుల సమస్యలపై 12 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్, నెలకు రూ.4 వేల నిరుద్యోగ భృతి అందిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా హామీల అమలుపై స్పష్టత లేదని విమర్శించారు. లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి పోటీ పరీక్షలకు సిద్ధమవుతుండగా, ప్రభుత్వం నుంచి సరైన కార్యాచరణ కనిపించడం లేదన్నారు. యువతకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని, ప్రతి హామీ ప్రస్తుత స్థితి, అమలు గడువును వెల్లడించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్‌కు అందజేసిన వినతిపత్రంలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, వార్షిక జాబ్ క్యాలెండర్ విడుదల, నిరుద్యోగ భృతి, టీజీపీఎస్సీ ప్రక్షాళన, ప్రతి జిల్లాలో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల ఏర్పాటు, ప్రైవేట్ రంగంలో స్థానిక యువతకు 75 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించడం వంటి డిమాండ్లు ఉన్నాయని తెలిపారు. అలాగే యువతకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు, పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్ల పంపిణీ, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులకు ప్రత్యేక నియామకాలు చేపట్టాలని కోరారు. పోలీస్ ఉద్యోగాల దేహదారుఢ్య పరీక్షల్లో లాంగ్ జంప్ అర్హత ప్రమాణాన్ని 3.6 మీటర్లకు తగ్గించాలని విజ్ఞప్తి



చేశారు. యువత భవిష్యత్తుతో రాజకీయాలు చేయవద్దని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాకేష్ రెడ్డి డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత హక్కుల కోసం ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కిలారు నాగేశ్వర్ రావు,దీ=నా కార్పొరేటర్లు,నాయకులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా మారిన ప్రీ ప్రైమరీ విద్య

- ప్రీ ప్రైమరీ బోధకులకు జీతాలు చెల్లించాలి
- మియాపూర్ భూముల డబ్బులు విద్యకు కేటాయించాలి
- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 17 (భద్రాద్రి న్యూస్) : రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ విద్య మొక్కుబడిగా మారిందని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... ప్రీ ప్రైమరీ స్కూళ్లను ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 1032 స్కూళ్లలో ప్రీ ప్రైమరీ విద్య కోసం ఇంటర్మీడియట్ అర్హత తో నియమించిన వారికి రూ.8వేలు, అదేవిధంగా ఆయాకు రూ.6వేలు చెల్లిస్తామని నియామకం చేసుకొని 5నెలలు కావస్తున్నా వారికి నేటికి ఒక్క నెల జీతం కూడా ఇవ్వలేదని దీంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వారికి జీతాలు ఇవ్వాలని కోరారు.రేవంత్ రెడ్డికి విద్య పట్ల చిత్తశుద్ధి ఉంటే మియాపూర్ భూములు అమ్మితే వచ్చే రూ.30వేల కోట్లకు పైగా డబ్బులను విద్యనిధిలో జమచేసి 1200 ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ లు, 1200 తెలంగాణ ఫౌండేషన్ స్కూల్ లు,150 డిగ్రీ కళాశాలలు, 17 యూనివర్సిటీ లు అభివృద్ధి చేసే అవకాశం రేవంత్ రెడ్డి కి వచ్చిందని, మియాపూర్ భూముల డబ్బులను విద్యకు కేటాయించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖను తన వద్దే పెట్టుకున్న రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఒక్కసారి కూడా విద్యపై సమీక్ష చేయలేదని, తెలంగాణ మోడల్ స్కూల్ లు కేవలం కాంట్రాక్టర్ల కోసమే చేపడుతున్నట్టు ఉన్నాయని విమర్శించారు. భవిష్యత్తులో విద్యారంగ సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి



మాలోత్ వీరు నాయక్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు గజ్జెల శంకర్, చుంచుపల్లి మండల అధ్యక్షుడు చెనిగరపు నిరంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఓ హోటల్ యజమాని...

- లక్షలాది రూపాయల వ్యాపారం.. జీఎస్టీ చెల్లింపులపై అనుమానాలు
- అనధికారిక ట్రాన్స్‌ఫార్మర్ల వినియోగం, కబరస్తాన్ భూముల ఆక్రమణ ఆరోపణలు
- కార్మికులకు అందని లేబర్ బీమా.. ప్రశ్నిస్తే 'ఎదురుదాడి'
- స్పందించని వివిధ శాఖల అధికారులు.. పట్టణంలో జోరుగా చర్చ

పాల్వంచ, నవంబర్17
(భద్రాద్రి న్యూస్):పాల్వంచ పట్టణంలో ఒక హోటల్ యజమాని అడ్డగోలు వ్యాపార సరళి స్థానికంగా కలకలం రేపుతోంది. చట్టాలు అందరికీ సమానమేనని చెప్పే పాలకులు, అధికారుల సమక్షంలోనే నిబంధనలను కాలరాస్తూ సాగుతున్న ఈ వ్యవహారంపై ఇప్పుడు తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

వ్యాపార లావాదేవీలపై నీలినీడలు..
పట్టణంలో భారీ స్థాయిలో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు హోటల్ యజమాని.. ప్రభుత్వానికి చెల్లించాల్సిన జీఎస్టీ (+ూ) నిబంధనలను సక్రమంగా పాటిస్తున్నారా లేదా అన్న దానిపై స్పష్టత లేదు. లక్షల్లో టర్నోవర్ సాగుతున్నప్పటికీ, అధికారుల తనిఖీలు లేకపోవడంతో పన్నుల ఎటత్తివేత జరుగుతోందన్న అనుమానాలు బలపడుతున్నాయి.

అనుమతుల్లేని ట్రాన్స్‌ఫార్మర్లు.. కబరస్తాన్ భూముల వివాదం..
వ్యాపార అవసరాల కోసం ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్లను వినియోగిస్తున్నారనే ఆరోపణలు విద్యుత్ శాఖ పనితీరును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. మరోవైపు, ముస్లిం మైనారిటీలకు చెందిన కబరస్తాన్ (శ్మశాన



వాటిక) భూములు ఆక్రమణకు గురవుతున్నాయనే ఆరోపణలు తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. రెవెన్యూ రికార్డులను బయటకు తీసి, వాస్తవాలను తేల్చాలని మైనారిటీ సంఘాలు కోరుతున్నాయి.

కార్మికుల హక్కులకు తూట్లు..
హోటల్‌లో పనిచేస్తున్న కార్మికులకు చట్టప్రకారం కల్పించాల్సిన లేబర్ బీమా, పీఎఫ్, ఇతర సంక్షేమ సదుపాయాలు ఏవీ అమలు కావడం లేదనే విమర్శలున్నాయి. కార్మిక శాఖ అధికారులు నిద్రమత్తు వీడి తనిఖీలు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నప్పటికీ, వారి నుంచి ఎలాంటి స్పందనా కరువైంది.

'పెద్దమనిషి' ముసుగులో ఎదురుదాడి!
ఈ అక్రమాలపై ఎవరైనా బాధ్యతాయుతంగా ప్రశ్నిస్తే.. "గతంలో మీరెక్కడ పెట్టలేదా?" అంటూ ఎదురు ప్రశ్నలు వేస్తూ నీతులు వల్లిస్తున్నారనే విమర్శలున్నాయి. వ్యాపార పరిమాణం, ఆర్థిక స్థోమత, పలుకుబడిని అడ్డుపెట్టుకుని చట్టాన్ని చేతిలోకి తీసుకోవడం ఎంతవరకు సమంజసమని పట్టణ ప్రజలు మండిపడుతున్నారు.

అధికారుల మౌనం వెనుక అంతర్యమేమిటి?
విద్యుత్ శాఖ: అనధికార ట్రాన్స్‌ఫార్మర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?
జీఎస్టీ శాఖ: భారీ లావాదేవీలు జరిగే ఈ హోటల్‌పై ఆడిట్ లేదా తనిఖీలు జరిగాయా?
రెవెన్యూ శాఖ: కబరస్తాన్ భూముల హద్దులను నిర్ధారించేందుకు ఎందుకు వెనుకంజ వేస్తున్నారు?
కార్మిక శాఖ: కార్మికుల భద్రతను గాలికొదిలేస్తే చూస్తూ ఊరుకుంటారా?
రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా? లేక అధికారుల ఉదాసీనత వల్లే ఇదంతా జరుగుతోందా? అనే ప్రశ్నలకు సమాధానం దొరకాల్సి ఉంది.
సామాన్యులపై నిబంధనల పేరుతో కొరడాళిపించే అధికారులు.. ఇలాంటి బడా వ్యాపారుల విషయంలో మాత్రం మౌనం వహించడం పట్ల ప్రజాగ్రహం పెల్లుబుకుతోంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి, రెవెన్యూ, విద్యుత్, జీఎస్టీ, కార్మిక శాఖ అధికారులతో సంయుక్త విచారణకు ఆదేశించి, తప్పు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని పాల్వంచ ప్రజలు కోరుతున్నారు.

కొత్తగూడెంలో నేడు ఉద్యోగ, ఉపాధ్యాయుల ధర్మ దీక్ష.. భారీ మద్దతు

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయశాఖ మద్దతు



కొత్తగూడెం అర్బన్, నవంబర్ 17 (భద్రాద్రి న్యూస్) : కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సీపీఎస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) అమలు చేయాలనే డిమాండ్‌తో మంగళవారం (నవంబర్ 17) కొత్తగూడెంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు ధర్మ దీక్ష చేపట్టనున్నారు. టీఎస్ సీపీఎస్ ఈయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం సమీపంలోని ధర్నా చౌక్ వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. 2023 నవంబర్ 17న హన్మకొండలో జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలవుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు గుర్తు చేస్తున్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ధర్మ దీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్మ దీక్షకు మద్దతుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయశాఖ ఉద్యోగులు ముందుకొచ్చారు. కొత్తగూడెం జిల్లా కోర్టు వెలుపల సన్నాహక సమావేశం నిర్వహించి కార్యక్రమానికి తమ మద్దతు ప్రకటించారు. ఈ సమావేశంలో పలువురు జ్యుడీషియల్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వ్యవసాయ సాగునీటి, పశుసంవర్ధక శాఖల ప్రగతిపై ప్రత్యేక సమీక్షా సమావేశం





కామేపల్లి, నవంబర్17 (భద్రాద్రి న్యూస్): కామేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఉన్నత స్థాయి ప్రత్యేక సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అభివృద్ధి పనుల ప్రగతిపై సమగ్రంగా సమీక్షించారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్డీఓ) ఆదేశాల మేరకు అత్యవసర ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఏపీడీ చలపతిరావు తెలిపారు. ?వీబీ–జీ రామ్ జీ కన్వర్జెన్సీ పథకంలో భాగంగా చేపడుతున్న పలు పనులపై ఈ సందర్భంగా కూలంకషంగా చర్చించారు. ప్రధానంగా చెరువుల మరమ్మతులు చేపట్టడం, పూడికతీత పనులు, కలుపు మొక్కల తొలగింపు (జంగిల్ క్లియరెన్స్), అలాగే సాగునీటి సరఫరా కోసం ఫీల్డ్ అలాగే ఫీడర్ కాలువల పునరుద్ధరణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో పశుపోషణను ప్రోత్సహించే దిశగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల నీటి తొట్టెల(క్యాటిల్ ట్రఫ్స్) నిర్మాణ పనులను పరిశీలించారు. మరోవైపు వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు మేలు చేకూర్చే పశుగ్రాస పెంపకం అజోలా తయారీ పద్ధతులపై కూడా విస్తృతంగా చర్చించి,నిర్దేశిత లక్ష్యాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

చిల్డ్రన్స్ డే వేడుకల్లో ప్రకృతి ప్రేమికుడికి అపూర్వ గౌరవం



కొత్తగూడెం అర్బన్, నవంబర్ 17 (భద్రాద్రి న్యూస్) : పర్యావరణ పరిరక్షణకు విశేష కృషి చేస్తున్న వాక్ ఫర్ ట్రీస్ వనజీవి విశ్వామిత్ర చౌహాన్‌కు చిల్డ్రన్స్ డే వేడుకల్లో అవార్డు అందించి ఘనంగా సత్కరించారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భద్రాద్రి కోతగూడెం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన చిల్డ్రన్స్ డే వేడుకల్లో జిల్లా సంక్షేమ శాఖ అధికారి మంగతార చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. 'మై డే.. మై రైట్స్.. మై ఫ్యూచర్' నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా భావితరాలకు పచ్చని భవిష్యత్‌ను అందించేందుకు ప్రతిరోజూ మొక్కలు నాటుతూ, వాటిని సంరక్షిస్తున్న విశ్వామిత్ర చౌహాన్ సేవలను గుర్తించి ఈ గౌరవం అందించారు. జిల్లా సంక్షేమ శాఖ నుండి వరుసగా మూడో ఏడాది చిల్డ్రన్స్ డే సందర్భంగా అవార్డు అందుకోవడం విశేషం. ఈ సందర్భంగా విశ్వామిత్ర చౌహాన్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించడం, పచ్చదనం పెంపునకు అందరినీ భాగస్వాములను చేయడమే తన లక్ష్యమని తెలిపాడు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ నర్సింగ్ ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

-- వైద్య ఆరోగ్యశాఖ అధికారికి టీఎంఆర్‌పీఎస్ నాయకుల వినతి



కొత్తగూడెం అర్బన్, నవంబర్ 17 (భద్రాద్రి న్యూస్) : ప్రభుత్వ నర్సింగ్ ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణను అమలు చేసి మాదిగలతో పాటు ఉప కులాలకు న్యాయం చేయాలని తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేశ్ మాదిగ అన్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సూపరింటెండెంట్ డి.శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఎస్సీ వర్గీకరణ ఉద్దేశానికి అనుగుణంగా ప్రభుత్వ నర్సింగ్ ఉద్యోగ నియామకాల్లోనూ రిజర్వేషన్లను అమలు చేయాలని, కేటగిరీల వారీగా ఉద్యోగాలు భర్తీ చేసి సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడిన మాదిగలకు సముచిత అవకాశాలు కల్పించాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ ఉత్తర్వులు అమలయ్యేలా జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన సూపరింటెండెంట్ డి.శ్రీనివాస్ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎంఆర్‌పీఎస్ సీనియర్ నాయకులు జె.శ్రీనివాస్ మాదిగ, జిల్లా నాయకులు ఎస్ఎల్‌జీ శ్రీనివాస్ మాదిగ, బొమ్మెర అశోక్ మాదిగ, బేకుర్తి రాజు మాదిగ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంది : ఎమ్మెల్యే రాందాస్ నాయక్

- కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను,
ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుంది - ఎమ్మెల్యే రాందాస్ నాయక్





వైరా, నవంబర్ 17, (భద్రాద్రి న్యూస్):
వైరా నియోజకవర్గ కొనిజర్ల, వైరా మండలాలలో నిరుపేదలకు చేయూత పెన్షన్స్ మంజూరి పత్రాలను ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేసి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని, ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇల్లు, ఉచిత విద్యుత్, వికలాంగులకు, వితంతువులకు, వృద్ధులకు పెన్షన్లను, రైతులకు రైతు భరోసా, మహిళలకు వడ్డీ లేని రుణాలు, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదని గత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. రాబోయే రోజుల్లో మరల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, మండల అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూరంపల్లి రామారావు, వడ్డే నారాయణరావు, బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సీతారాములు, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, స్థానిక సర్పంచులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఓపీఎస్‌కే మన ఓటు..
భద్రాద్రి కలెక్టరేట్ వద్ద ఉద్యోగుల ధర్నా

-- తెలంగాణ సీపీఎస్ ఉద్యోగులు సంఘం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాస్





కొత్తగూడెం అర్బన్, నవంబర్ 17 (భద్రాద్రి న్యూస్) : కాంగ్రెస్ సర్కార్ ఉద్యోగులను మోసం చేసిందని తెలంగాణ సీపీఎస్ ఉద్యోగులు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాస్ అన్నారు. పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కొత్తగూడెం కలెక్ట్రెట్ ధర్నా చౌక్ వద్ద మంగళవారం భారీ ధర్నా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా సీపీఎస్ ఉద్యోగులు సామూహిక సెలవు పెట్టి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. సర్కారు దిగి వచ్చేదాకా దశల వారీగా పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఇప్పటికే పదవీ విరమణ చేసిన ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవున్నారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ నిలబెట్టుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన వస్తుందని హెచ్చరించారు. ఆందోళనలో అంగన్‌వాడీ శాఖ ముందువరుసలో ఉండి కార్యక్రమానికి పూర్తి మద్దతు ఇవ్వడం చాలా సంతోషం అన్నారు. సంఘాలకు అతీతంగా జరిగిన ఈ ధర్నాకు ఇంత పెద్ద ఎత్తున ఉద్యోగులు రావడం శుభ పరిణామమన్నారు. ఈ ధర్నాలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు లక్ష్మణ్, రవి. అంగన్‌వాడీ నాయకురాలు ధనలక్ష్మి, రాజశేఖర్, గోరుంట్ల సురేశ్, నాగునాయక్ పాల్గొన్నారు. ఉద్యోగుల ధర్నాకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి సంఘీభావం తెలిపారు.

శోధా యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి వీడాలి

-- సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా



కొత్తగూడెం అర్బన్, నవంబర్ 17 (భద్రాద్రి న్యూస్) : ఓబీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమింపజేయడంలో శోధా కంపెనీ యాజమాన్యం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా తీవ్రంగా ఎండగట్టారు. సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని వెంకటేష్ ఖని కోల్‌మైన్ (వీకేసీఎం) ఓపెన్‌కాస్ట్ ఓబీ కాంట్రాక్ట్ కార్మికులు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. కార్మికులు రోజుల తరబడి ఆందోళన చేస్తున్నా శోధా యాజమాన్యం మొండిగా వ్యవహరించడం దారుణమన్నారు. ఈ విషయంలో సింగరేణి యాజమాన్యం కూడా తగిన చొరవ తీసుకోకపోవడంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వెంటనే యాజమాన్యాలు స్పందించి కార్మికులకు రావాల్సిన బోనస్, వేతనాలు, ఇతర చట్టబద్ధమైన హక్కులను కల్పించాలని, విధుల నుంచి తొలగించిన కార్మికులను తిరిగి పనిలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఓపికను పరీక్షించవద్దని, తక్షణమే చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించకుంటే రాబోయే రోజుల్లో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికుల హక్కుల సాధన కోసం జరిగే ప్రతి పోరాటంలో సిపిఐ, ఏఐటీయూసీ ముందుండి నడిపిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు, ఓబీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, కంచర్ల జమలయ్య, నాయకులు జె గట్టయ్య, మార్నల్, యూసఫ్, భూక్యా శ్రీను, నేరెళ్ల రమేష్, బండి నర్సింహా, బోయిన విజయ్ కుమార్, గడ్డం సతీష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వైరా మండలంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి పాఠశాలల సందర్శన

- జిల్లా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం- డీ.ఈ.వో వాసంతి :

వైరా, నవంబర్ 17 (భద్రాద్రి న్యూస్):
వైరా, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, అదే ప్రాంగణంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి మంగళవారం ఎఫ్ ఎల్ ఎన్ ఫౌండేషనల్ లిటరసీ డ న్యూమర్సీ కార్యక్రమంలో భాగంగా సందర్శించి విద్యార్థుల అభ్యసన స్థాయిలను పరిశీలించారు.ఈ సందర్భంగా ముందుగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి గణిత బోధన తరగతిని పరిశీలించి, విద్యార్థుల గణిత సామర్థ్యాలు, సంఖ్యా పరిజ్ఞానం, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను సమీక్షించారు. విద్యార్థులకు గణిత అంశాలు సులభంగా అర్థమయ్యేలా వినూత్న బోధనా పద్ధతులు, బోధనాభ్యసన సామగ్రిని వినియోగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి భౌతిక శాస్త్ర బోధనను పరిశీలించి విద్యార్థుల విషయ పరిజ్ఞానం, అవగాహన, అభ్యసన సామర్థ్యాలను సమీక్షించారు. అలాగే పాఠశాలలోని ఏ .ఎక్స్ .ఎల్, ల్యాబ్‌లను సందర్శించి విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడంతో పాటు డిజిటల్ అభ్యసనానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. పరీక్షలకు మిగిలి ఉన్న వంద రోజుల సమయాన్ని ఎంతో విలువైనదిగా భావించి ప్రణాళికతో చదువుకోవాలని సూచించారు. రోజువారీ చదువుకు సమయపాలన పాటించడం, పాఠ్యాంశాలను నిరంతరం పునశ్చరణ చేయడం, గత సంవత్సరాల ప్రశ్నపత్రాలను సాధన చేయడం, మోడల్ పరీక్షలు రాయడం వంటి అంశాలపై పలు సూచనలు, సలహాలు అందించారు.



పరీక్షల్లో ఉత్తమ గ్రేడ్ పాయింట్లు సాధించాలంటే క్రమశిక్షణ, నిరంతర సాధన, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని విద్యార్థులకు తెలియజేశారు. ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు. ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థుల్లో చదవడం, రాయడం, గణిత ప్రాథమిక నైపుణ్యాలను పటిష్టపరచడం అత్యంత ముఖ్యమని, ప్రతి విద్యార్థి నిర్దేశిత అభ్యసన సామర్థ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీ చావా శ్రీనివాసరావు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,వైరా ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి స్వప్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి మల్లేశ్వరి, సి సి శ్రీ మాధవరావు జిల్లా ఎఫ్. ఎల్. ఎన్. టీమ్ సభ్యులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థుల అభ్యసన ప్రమాణాల పెంపు, పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధన, నాణ్యమైన విద్య అందించడం లక్ష్యంగా పాఠశాలల పర్యవేక్షణ నిరంతరం కొనసాగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.



సీపీఎస్ రద్దు కోసం ఉపాధ్యాయులు ఉద్యమించాలి!

- పాత పెన్షన్ విధానాన్ని
తక్షణమే అమలు చేయాలి
- ఆర్‌యూపీపీ జిల్లా అధ్యక్షుడు లావుడ్యా
రవికుమార్ చౌహాన్ డిమాండ్

కామేపల్లి, నవంబర్17 (భద్రాద్రిన్యూస్):
సీపీఎస్ (కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం) విధానాన్ని తక్షణమే రద్దు చేసి,పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) అమలు చేయాలని రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్తు (ఆర్‌యూపీపీ) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన లావుడ్యా రవికుమార్ చౌహాన్. రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో సీపీఎస్ సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రగంటి శశిధర్ అధ్యక్షతన చేపట్టిన సీపీఎస్ ధర్మదీక్షకు ఆర్‌యూపీపీ రాష్ట్ర అధ్యక్షుడు శానమోని నరసింహులు, ప్రధాన కార్యదర్శి శశికుమార్ యాదవ్‌ల ఆదేశాల మేరకు జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా రవికుమార్ చౌహాన్ మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానం అమలవుతున్నప్పుడు మన తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు సాధ్యం కావడం లేదని ప్రశ్నించారు. భవిష్యత్తులో రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో 80 శాతం మంది సీపీఎస్ పరిధిలోనే ఉంటారని, ఉద్యోగుల సొమ్మును ఎల్ఐసీ, ఎస్‌బీఐ తదితర సంస్థల ద్వారా షేర్ మార్కెట్‌లో పెట్టాల్సిన అవసరం ఏముందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు రాష్ట్ర మంత్రుల ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. గతంలో రాష్ట్ర అధ్యక్షుడు నరసింహులు ఆధ్వర్యంలో భాషా పండితుల సమస్యలను పరిష్కరించుకున్న



తరహాలోనే, సీపీఎస్ ఉద్యోగులు కూడా ఉప్పెనలా ఉద్యమిస్తేనే హక్కులు సాధించుకోగలరని పిలుపునిచ్చారు. ?ఈ దీక్షలో ఆర్‌యూపీపీ జిల్లా కోశాధికారి లాకావత్ బంగారు, నాయకులు మాణిక్‌చంద్, సుధాకర్,శ్రీను, రవి,శ్రీనివాస్, ప్రమీల,సుజాత, లక్ష్మి, రాఘవరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎస్ ఉద్యోగుల సామూహిక సెలవు ధర్మదీక్ష విజయవంతం

- మేనిఫెస్టో లో హామీ ఇచ్చిన విధంగా వెంటనే CPS ను రద్దు చేయాలి.
- తుక్కాని శ్రీనివాసరెడ్డి అధ్యక్షుడు (TSCPSEU భద్రాద్రి)

పాల్వంచ, నవంబర్17 (భద్రాద్రి న్యూస్)
సిపిఎస్ ను రద్దు చేస్తామన్న ప్రభుత్వ హామీ నిలబెట్టుకోవాలి కాంగ్రెస్ మేనిఫెస్టోను గౌరవించి సిపిఎస్ వెంటనే రద్దు చేయాలి. కాంగ్రెస్ పార్టీ సాధారణ ఎన్నికల ముందు మాట ఇచ్చి మ్యానిఫెస్టో పెట్టిన విధంగా వెంటనే సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని టి ఎస్ సి పి ఎస్ ఇ యు భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు శ్రీ తుక్కాని శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. టీఎస్ సీపీఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు నేడు సామూహిక సెలవులు పెట్టి 33 జిల్లా కేంద్రాల్లో ధర్నా చౌక్లో ధర్మదీక్షలు చేసే కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి జిల్లాలోని సుమారు 2000 సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు సామూహిక సెలవులు పెట్టి కలెక్టరేట్ ప్రాంగణంలోని ధర్నా చౌక్ లో ధర్మదీక్ష చేశారు.ఈ ధర్మదీక్ష కార్యక్రమం లో భద్రాద్రి జిల్లాలోని అన్ని ఉద్యో గ ఉపాధ్యాయ సంఘాలు నాయకులు పాల్గొని సంఘీభావం తెలియజేశారు. ఈ ధర్మదీక్ష కార్యక్రమం టి ఎస్ సి పి ఎస్ ఇ యు జిల్లా అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 2023 సాధారణ ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంను ఏర్పాటు చేస్తే వెంటనే సిపిఎస్ మీరు రద్దుచేసి పాత పెన్షన్ ని పునరుద్ధరిస్తామని హామీ ఇవ్వడమే కాకుండా కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడా పొందుపరచడం జరిగింది. ప్రభుత్వం ఏర్పాటు చేసి మూడు సంవత్సరాలు అయినా ప్రభుత్వం నుండి సిపిఎస్ రద్దు దిశగా ఎలాంటి అడుగులు పడకపోవడం చే జూలై 11 నుంచి టి ఎస్ సి పి ఎస్ ఇ యు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ స్థిత ప్రజ్ఞ భద్రాద్రి జిల్లాలోని భద్రాచలం రాములవారి పాదాల నుండి సిపిఎస్ రద్దు కోరుతూ జన జాగరణ పేరుతో 33 జిల్లాల మీదుగా బస్సు యాత్ర చేయడం జరిగింది. ఈ జన జాగరణ యాత్రలో తెలంగాణ లోని సుమారు వందమంది ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలను కలిసి సిపిఎస్ ను రద్దు కోరుతూ వినతి పత్రాలు అందించడం జరిగింది. జన జాగరణ యాత్ర ముగింపు సందర్భంగా ఆగస్టు 23న వేలాదిమంది సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులతో లాల్ బహుదూర్ స్టేడియంలో జన జాగరణ సభను చేయడం జరిగింది. ఈ సభలో రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ నవంబర్ 17 లోపు సిపిఎస్ రద్దు పై ప్రభుత్వం నిర్ణయం తీసుకోపోతే నవంబర్ 17న రాష్ట్రంలోని సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు అందరూ సామూహిక సెలవు పెట్టి ధర్మదీక్షలు చేస్తామని చెప్పడం జరిగింది. అయినా ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం చే ఈరోజు భద్రాద్రి జిల్లాలోని సామూహిక సెలవాలు పెట్టి ధర్మదీక్ష చేస్తున్నామని తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన మాట ప్రకారం వారి మేనిఫెస్టోని గౌరవించి వెంటనే సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు లేకపోతే అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలను కలుపుకొని సిపిఎస్ ని రద్దు చేసే వరకు ఉద్యమా న్ని ఉధృతం చేస్తామని తెలియజేశారు.

తీర్మానాలు

ఈ ధర్మదీక్ష సభ సాక్షిగా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి గారు సిపిఎస్ ఉద్యోగుల ఉపాధ్యాయుల చప్పట్ల మధ్య ఈ క్రింది తీర్మానాలు చేయడం జరిగింది.

1) మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వెంటనే సిపిఎస్సి రద్దు చేయాలి సిపిఎస్ రద్దు కమిటీలో టీఎస్ సి పీ యస్ కు ప్రాతినిధ్యం కల్పించాలి.

2)న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీములో రిటైర్ అయిన సిపిఎస్





ఉద్యోగులకు కూడా ట్రీట్మెంట్ కొనసాగించాలి. ఎంప్లాయిస్ హెల్త్ స్కీం ట్రస్ట్ బోర్డ్ లో సిపిఎస్ సంఘానికి ప్రాతినిధ్యం కల్పించాలి.

3)సిపిఎస్ ఉద్యోగుల డి ఏ బకాయిలు ఏక మొత్తంలో నగదు రూపంలో చెల్లించాలి.

రాబోయే డీఏ, పిఆర్సి ఏరియాస్ ని కూడా ఏక మొత్తంలో నగదు రూపంలో చెల్లించాలి.

ఈ ధర్మదీక్ష కార్యక్రమంలో టిఎస్ సీపీఎస్సీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రాష్ట్ర ఐ టి సెల్ కార్యదర్శి గోరింట్ల సురేష్,రాష్ట్ర కార్యదర్శి నాగు నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ,మహిళా ఉపాధ్యక్షురాలు మంజు శ్రీ తో పాటు జిల్లా బాధితులు 23 మండలాల బాధ్యులు పాల్గొన్నారు. టి ఎస్ టి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాములు నాయక్ టీజీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ పిఆర్టియు టీజీ జిల్లా అధ్యక్షుడు రవి, టిజిఎల్ఏ జిల్లా అధ్యక్షుడు టీజీవో ఉపాధ్యక్షుడు బండి వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ సెక్రటరీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కిరణ్, సతీష్ లు, పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షుడు నరసయ్య, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, తెలంగాణ గెజిటెడ్ నాన్ గెజిటెడ్ ఎంప్లాయిస్ కళావిజ్ఞాన వేదిక అధ్యక్షుడు వెంకట ముత్యం, ఐసిడిఎస్ జిల్లా అధ్యక్షులు ధనలక్ష్మి, ఏఎన్ఎముల అధ్యక్షురాలు ఉమారాణి,భద్రాచలం రాముల గుడి అర్చకులు రవికుమార్ శర్మ,టిపియుఎస్ జిల్లా అధ్యక్షుడు సురేష్, ఆర్ యు పీ పీ జిల్లా అధ్యక్షుడు రామ్ సింగ్ లు, ఏ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు రాంబాబు,టిఎన్జీవో జిల్లా నాయకుడు శ్రీనివాసరావుతో పాటు టీఎస్ సి పీ యస్ భద్రాద్రి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

యూత్ డిక్లరేషన్ పేరుతో యువతను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

-- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాకేష్ రెడ్డి

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 17 (భద్రాద్రి న్యూస్) : యూత్ డిక్లరేషన్ పేరుతో యువతను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాకేష్ రెడ్డి పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా ఆయన అడిషనల్ కలెక్టర్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు తెలంగాణ నిరుద్యోగ యువత, విద్యార్థుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ముందు యువతే లక్ష్యంగా యూత్ డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత అదే యువతను విస్మరించడం దురదృష్టకరం అన్నారు. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్, నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి అంటూ హామీలు ఇచ్చి యువత ఓట్లను కోరిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చాక ఆ హామీల అమలుపై స్పష్టమైన కార్యాచరణ చూపడం లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో గ్యారంటీ కార్డులు ఇచ్చి యువత భవిష్యత్‌పై ఆశలు కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ఆ హామీల అమలు గురించి ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సిన బాధ్యత నుండి తప్పించుకోలేదన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం.. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ఇవ్వలేని పరిస్థితిలో ఎందుకు ఉందని, ప్రతి సంవత్సరం ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేస్తామని చెప్పిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగులు సంవత్సరాల తరబడి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని, తల్లిదండ్రులు అప్పులు చేసి పిల్లలకు కోచింగ్ ఇప్పిస్తున్నారని, కానీ ఉద్యోగాలపై స్పష్టత లేక యువత భవిష్యత్ అయోమయంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు నిరుద్యోగుల వయో పరిమితి దాటిపోతుంటే, మరోవైపు ప్రభుత్వ హామీలు మాత్రం కాగితాలకే పరిమితమవుతున్నాయని విమర్శించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం ప్రభుత్వ దయాదాక్షిణ్యం కాదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి సంబంధించిన బాధ్యత అని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగ నియామకాల ప్రక్రియకు ప్రాధాన్యత ఇచ్చి లక్షలాది ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. ఉద్యోగ నియామకాలు, విద్యార్థుల సంక్షేమం, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు మద్దతు వంటి అంశాల్లో ప్రభుత్వం తన పనితీరును ప్రజల ముందు ఉంచాలన్నారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. ప్రతి సంవత్సరం ముందుగానే వార్షిక జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలన్నారు. అర్హులైన నిరుద్యోగ యువతకు నెలకు ?4,000 నిరుద్యోగ భృతి అందించాలని డిమాండు చేసారు. టిజిపిఎస్సి ను ప్రక్షాళన చేసి పరీక్షల నిర్వహణలో పారదర్శకత తీసుకురావాలన్నారు. ప్రతి జిల్లాలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రైవేట్ రంగంలో తెలంగాణ యువతకు 75 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చట్టబద్ధమైన విధానం తీసుకురావాలన్నారు. స్వయం ఉపాధి కోసం యువతకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు అందించాలన్నారు. పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేసి పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేయాలని డిమాండు చేసారు. ప్రతి కాలేజీ విద్యార్థినికి ఎలక్ట్రిక్ స్కూటర్ అందించే పథకాన్ని అమలు చేయాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులకు ప్రత్యేక నియామక డ్రైవ్ చేపట్టాలన్నారు. పోలీస్ ఉద్యోగాల దేహ దారుఢ్య పరీక్షల్లో లాంగ్ జంప్ అర్హత ప్రమాణాన్ని 3.6 మీటర్లకు తగ్గించాలనారు. యువత ఎన్నికల సమయంలో ఓట్లు వేసే యంత్రాలు కాదు.. తెలంగాణ భవిష్యత్‌ను నిర్మించే శక్తి. వారి జీవితాలతో, ఉద్యోగాల ఆశలతో రాజకీయాలు చేయడం మానుకోవాలి. యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని, ప్రతి హామీకి సంబంధించిన ప్రస్తుత స్థితి, అమలు గడువును ప్రజలకు వెల్లడించాలని ఏనుగుల రాకేష్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు నిరుద్యోగ యువత తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామని, వారి హక్కుల కోసం ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు యువతకు ఇచ్చిన హామీలకు ఇప్పుడు సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చింది. మాటలు కాదు.. ఉద్యోగాలు కావాలి. హామీలు కాదు.. అమలు కావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కిలారీ నాగేశ్వర్ రావు, బాలకృష్ణ, డిష్ నాయుడు, అనుదీప్, కార్పొరేటర్లు రాంబాబు, మల్లెల స్వప్న, మందు చందు, గుణ చరిత్, రాజశేఖర్, ముత్యాల ప్రవీణ్, దాసరి నాగేశ్వర రావు, కంచర్ల రామారావు, గణేష్, తెలంగాణ సురేష్, ఆనంద్, వీరన్న, దాబా శంకర్ పాల్గొన్నారు.





జపాన్ పర్యటనలో భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం అర్బన్, నవంబర్ 17 (భద్రాద్రి న్యూస్) : నీతి ఆయోగ్ మరియు జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ అండ్ బ్లాక్స్ కార్యక్రమంలో భాగంగా నవంబర్ 15 నుంచి 21 వరకు జపాన్‌లో నిర్వహిస్తున్న అధ్యయన పర్యటనలో జిల్లా కలెక్టర్ పాల్గొంటున్నారు. ఈ పర్యటనలో భాగంగా జపాన్‌లో అమలవుతున్న ఆధునిక అభివృద్ధి విధానాలు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, సమర్థవంతమైన పరిపాలనా పద్ధతులు, ప్రజా సేవల నిర్వహణ, పారిశుధ్యం, మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక సంస్థల పనితీరు తదితర అంశాలను పరిశీలించి అధ్యయనం చేస్తున్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు జపాన్ అనుసరిస్తున్న వినూత్న విధానాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై అవగాహన పొందుతున్నారు. జిల్లాలోని ఆస్పిరేషనల్ బ్లాక్‌తో పాటు ఇతర వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని విద్య, వైద్యం, పోషకాహారం, వ్యవసాయం, తాగునీరు, పారిశుధ్యం, మౌలిక సదుపాయాల రంగాల్లో జపాన్ అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను జిల్లాలో అమలు చేసేందుకు గల అవకాశాలను పరిశీలిస్తున్నారు. ఈ అధ్యయన పర్యటన ద్వారా పొందిన అనుభవాలు, పరిజ్ఞానం, ఉత్తమ అభివృద్ధి విధానాలను జిల్లాలోని స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అన్వయించి, అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించే దిశగా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టనుంది.

నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి క్విజ్, వ్యాసరచన పోటీలు



కొత్తగూడెం అర్బన్, నవంబర్ 17 (భద్రాద్రి న్యూస్) : ఎన్నికలపై, ఓటర్ల జాబితపై అవగాహన కలిపించే ఉద్దేశంతొ రాష్ట్ర ఎన్నికల అధికారి వారి సూచనల మేరకు, జిల్లాలోని అన్ని పాఠశాలలో ఎలక్ట్రోరల్ లిటెరసి క్లబ్బులు ఏర్పాటు చేయడం జరిగింది. తదుపరి విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి, జిల్లాలోని అన్ని పాఠశాలలు (9ఽ10వ తరగతుల) విద్యార్థులకు పాటశాల స్థాయిలో క్విజ్ మరియు వ్యాసరచన పోటీలను నిర్వహించి ఇద్దరిని ఎంపిక చేసి, నియోజక వర్గ స్థాయిలో ప్రతి విభాగం నుండీ ఐదుగురిని ఎంపిక చేయడం జరిగింది. ప్రతి నియోజక వర్గంలో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో క్విజ్ మరియు వ్యాసరచన పోటీలను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ది:18-11-2026, ఉదయం 10:00 గంటల నుండీ సమీకృత జిల్లా కలెక్టర్ మీటింగ్ హాలు నందు పోటీలను నిర్వహించబడును అని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తెలిపినారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపునకు ప్రత్యేక కార్యాచరణ

- సింగరేణి మండలంలో ఏఎంఓ పెసర ప్రభాకర్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు
- విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై క్షేత్రస్థాయి సమీక్ష.. ఎఫ్ఎల్ఎన్ అమలు, బోధనా పద్ధతులపై ప్రత్యేక పరిశీలన

కారేపల్లి, నవంబర్ 17 (భద్రాద్రి న్యూస్ -- రాములు): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడం, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ఆశించిన స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా విద్యాశాఖ క్షేత్రస్థాయి పర్యవేక్షణను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి (ఏఎంఓ) పెసర ప్రభాకర్ రెడ్డి మంగళవారం సింగరేణి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి విద్యాబోధన తీరును సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిలు, ఉపాధ్యాయుల బోధనా విధానాలు, పాఠశాలల్లో అమలవుతున్న విద్యా కార్యక్రమాల పురోగతిపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎఫ్ఎల్ఎన్ విభాగం సభ్యులు శ్యామ్లాల్, ప్రవీణ్‌లతో కలిసి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన ఏఎంఓ.. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు విశ్వనాథపల్లి, కోమట్లగూడెం, పేరుపల్లితో పాటు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు పేరుపల్లి, బస్వాపురం, సీతారాంపురం, ఉసిరికాయలపల్లి, విశ్వనాథపల్లి, కోమట్లగూడెం పాఠశాలలను సందర్శించారు. ముందస్తు సమాచారం లేకుండా పాఠశాలలకు చేరుకున్న అధికారులు తరగతి గదుల్లో జరుగుతున్న బోధనాభ్యసన ప్రక్రియలను ప్రత్యక్షంగా పరిశీలించారు.

విద్యార్థుల సామర్థ్యాలపై ప్రత్యేక దృష్టి

పాఠశాలల్లో విద్యార్థులు పాఠ్యాంశాలను ఏ మేరకు అర్థం చేసుకుంటున్నారు, చదవడం, రాయడం, గణిత ప్రాథమిక అంశాల్లో వారి సామర్థ్యాలు ఎలా ఉన్నాయనే విషయాలను అధికారులు పరిశీలించారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న పద్ధతులు, విద్యార్థుల భాగస్వామ్యం, తరగతి గదుల్లో అభ్యసన వాతావరణం తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించారు. విద్యార్థులందరికీ ఒకే విధమైన అభ్యసన స్థాయి ఉండదనే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి అదనపు సమయం కేటాయిస్తూ ప్రత్యేక శిక్షణ అందించాలని సూచించారు.

ఎఫ్ఎల్ఎన్ అమలుపై ఆరా

ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు చదవడం, రాయడం, గణితంలో కనీస సామర్థ్యాలు పెంపొందించేందుకు అమలు చేస్తున్న ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమం అమలు తీరును అధికారులు ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సాధిస్తున్న ప్రగతి, వెనుకబడిన విద్యార్థులకు అందిస్తున్న అదనపు అభ్యసన సహాయం, ఉపాధ్యాయులు అనుసరిస్తున్న బోధనా పద్ధతులపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల వర్క్‌బుక్స్, నోట్‌బుక్స్‌ను పరిశీలించి ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న దిద్దుబాట్ల తీరును సమీక్షించారు. విద్యార్థులు చేసిన తప్పులను గుర్తించి వాటిని సరిదిద్దేలా తగిన మార్గదర్శనం చేయాలని సూచించారు. పుస్తకాలకే పరిమితం కాకుండా బోధనాభ్యసన సామగ్రి (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్)ను సమర్థంగా వినియోగిస్తూ పాఠ్యాంశాలను సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించాలని సూచించారు. గ్రంథాలయ పీరియడ్ నిర్వహణ, విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందించేందుకు తీసుకుంటున్న చర్యలను కూడా పరిశీలించారు.

ఉపాధ్యాయులకు అకాడమిక్ గైడెన్స్

తనిఖీల అనంతరం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమైన ఏఎంఓ పెసర ప్రభాకర్ రెడ్డి విద్యార్థుల అభ్యసన ప్రగతిపై సమీక్షించారు. ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని అంచనా వేస్తూ, వారి స్థాయికి అనుగుణంగా బోధన చేపట్టాలని సూచించారు. విద్యా సంవత్సరం లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని నిర్దేశిత అభ్యసన ఫలితాలను సాధించే దిశగా ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. పాఠశాలల్లో గుర్తించిన లోపాలు, విద్యా ప్రమాణాల మెరుగుదలకు చేపట్టాల్సిన చర్యలను అకాడమిక్ గైడెన్స్ రిజిస్టర్‌లో నమోదు చేశారు. ఉపాధ్యాయులు తమ బోధనా విధానాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ విద్యార్థుల ప్రగతికి అనుగుణంగా మార్పులు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చదవడం, రాయడం, గణిత సామర్థ్యాల్లో వెనుకబడిన విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు.



నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని ఏఎంఓ పేర్కొన్నారు. విద్యార్థుల్లో నేర్చుకోవాలనే ఆసక్తిని పెంపొందిస్తూ, తరగతి గదులను చురుకైన అభ్యసన కేంద్రాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. కేవలం పాఠ్యాంశాలను పూర్తిచేయడమే కాకుండా విద్యార్థులు వాటిని ఎంతవరకు అర్థం చేసుకున్నారు, ఆచరణలో ఎంతవరకు ఉపయోగించగలుగుతున్నారనే అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నిరంతర పర్యవేక్షణ, సమష్టి కృషి, ఉపాధ్యాయుల అంకితభావంతోనే పాఠశాలల్లో ఆశించిన విద్యా ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ విద్యా చందన



కొత్తగూడెం అర్బన్, నవంబర్ 17 (భద్రాద్రి న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న 'ఇందిరమ్మ కుటుంబ బీమా' పథకంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అర్హులైన ప్రతి కుటుంబాన్ని నమోదు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కుటుంబ పెద్ద అనుకోని పరిస్థితుల్లో మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా చితికిపోకుండా రూ.5 లక్షల జీవిత బీమా పరిహారం అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కులం, ఆదాయం, ఏపీఎల్, బీపీఎల్ వంటి తేడాలు లేకుండా 18 నుంచి 59 ఏళ్ల వయస్సు గల అర్హులందరినీ గుర్తించాలని సూచించారు. గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణీలకు ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.ఆధార్, నామినీ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, బీమాదారుడికి దరఖాస్తు వివరాలను చదివి వినిపించిన తర్వాతే సంతకం తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ-డీఎం సైదేశ్వరరావు ఆన్‌లైన్ నమోదు ప్రక్రియపై సిబ్బందికి ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి, సీపీఓ జె. సునీత తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో 135 మంది జనరల్ అసిస్టెంట్ ఉద్యోగులకు సర్ఫేస్ పోస్టింగ్‌లు

- సీనియారిటీ ప్రాతిపదికన వెబ్ కౌన్సెలింగ్ ద్వారా పోస్టింగ్‌ల కేటాయింపు



కొత్తగూడెం అర్బన్, నవంబర్ 17 (భద్రాద్రి న్యూస్) : సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కొత్తగూడెం రీజియన్ పరిధిలోని భూగర్భ గనుల్లో విధులు నిర్వహిస్తున్న జనరల్ అసిస్టెంట్ (అండర్ గ్రౌండ్) ఉద్యోగులను ఉపరితల (సర్ఫేస్) విధులకు మార్చేందుకు కొత్తగూడెంలోని ఆర్‌సీఓఏ క్లబ్‌లో వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ ప్రక్రియలో సీనియారిటీ ప్రాతిపదికన మొత్తం 145 మంది ఉద్యోగులను కౌన్సెలింగ్‌కు ఎంపిక చేశారు. వీరిలో ఏడుగురు ఉద్యోగులు కౌన్సెలింగ్‌కు గైర్హాజరు కాగా, మరో ముగ్గురు ఉద్యోగులు సర్ఫేస్ విధులకు వెళ్లేందుకు తమ అంగీకారం లేదని తెలిపారు. మిగిలిన 135 మంది ఉద్యోగులకు వారి సీనియారిటీ ఆధారంగా జనరల్ అసిస్టెంట్ (సర్ఫేస్) పోస్టింగ్‌లను కేటాయించారు. ఇందులో కొత్తగూడెం ఏరియాకు 10 మందిని, సత్తుపల్లి ఏరియాకు 125 మంది ఉద్యోగులను కేటాయించారు. ఈ వెబ్ కౌన్సెలింగ్ ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, సీనియారిటీకి ప్రాధాన్యతనిస్తూ నిర్వహించి పోస్టింగ్‌ల కేటాయింపును విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం ఎం. గోవిందరావు, ఏజీఎం (ఐఈడీ) సి. వెంకయ్య, డీజీఎం (పర్సనల్) ఎస్. వెంకటేశ్వరరావు, డీజీఎంలు (ఐఈడీ) శంకర్ రెడ్డి, యోహాన్, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, డిప్యూటీ పర్సనల్ మేనేజర్లు కృష్ణ, ఎం. శ్రవణ్, డిప్యూటీ మేనేజర్ కార్తీక్ శర్మతో పాటు పర్సనల్, ఐఈడీ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచ్ హనుమంతరావు చొరవ.. బొక్కల తండాకు కొత్త వెలుగులు!

- ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశాలతో 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు
- ఏళ్లుగా వేధిస్తున్న లో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం.. గ్రామస్థులకు ఊరట

కారేపల్లి, నవంబర్ 17 (భద్రాద్రి న్యూస్ -- రాములు): గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్య పరిష్కారానికి భజ్య తండా గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు చొరవ చూపారు. బొక్కల తండాలో చాలాకాలంగా వేధిస్తున్న లో వోల్టేజ్ సమస్యను ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి విద్యుత్ శాఖ అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీంతో అధికారులు మంగళవారం గ్రామంలో 25 కేవీ సామర్థ్యం గల నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. సింగరేణి మండలం భజ్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని బొక్కల తండాలో తక్కువ వోల్టేజ్ కారణంగా గ్రామస్థులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గృహావసరాలకు విద్యుత్ వినియోగించుకోవడంలో, విద్యుత్ పరికరాల నిర్వహణలో సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రజల ఇబ్బందులను గుర్తించిన సర్పంచ్ హనుమంతరావు సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడారు. గ్రామంలో నెలకొన్న లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో స్పందించిన అధికారులు 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడంతో గ్రామస్థులకు విద్యుత్ సమస్య నుంచి ఉపశమనం లభించనుంది. గ్రామ ప్రజల సమస్యను గుర్తించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావుకు గ్రామస్థులు అభినందనలు తెలిపారు.



ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధుల చొరవతో పాటు అధికారుల సహకారం ఎంతో అవసరమని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అజ్మీర నారాయణ, విద్యుత్ శాఖ ఏఈ శ్రీశైలం, లైన్‌మెన్ మహమ్మద్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.



బెంగళూరులో తొలి కామన్వెల్త్ మహిళా పార్లమెంటేరియన్ల ప్రాంతీయ సదస్సు ప్రారంభం

- **విధానసౌధలో సదస్సును ప్రారంభించిన ఓం బిర్లా, డీకే శివకుమార్**
- **రెండు రోజుల పాటు కొనసాగనున్న సమావేశాలు**
- **మహిళా నాయకత్వం, ప్రాతినిధ్య బలోపేతంపై చర్చలు**
- **ప్రజాస్వామ్య వ్యవస్థల్లో మహిళల భాగస్వామ్యానికి ప్రాధాన్యం**

బెంగళూరు, నవంబర్ 17 : కర్ణాటక రాజధాని బెంగళూరులోని చారిత్రక విధానసౌధలో తొలి కామన్వెల్త్ మహిళా పార్లమెంటేరియన్ల (సీడబ్ల్యూపీ) భారత ప్రాంతీయ సదస్సు ప్రారంభమైంది. కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సంయుక్తంగా సదస్సును ప్రారంభించారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ సమావేశానికి మహిళా పార్లమెంటు సభ్యులు, వివిధ రాష్ట్రాల శాసనసభ్యులు హాజరవుతున్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థల్లో మహిళల నాయకత్వాన్ని బలోపేతం చేయడం, చట్టసభల్లో వారి ప్రాతినిధ్యాన్ని పెంపొందించడం, నిర్ణయాత్మక ప్రక్రియల్లో అర్థవంతమైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ఈ సదస్సు ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి. మహిళా ప్రజాప్రతినిధులు తమ అనుభవాలను పంచుకోవడంతో పాటు, నాయకత్వ అవకాశాలు, ప్రజాస్వామ్య సంస్థల్లో మహిళల పాత్రకు సంబంధించిన అంశాలపై చర్చించనున్నారు.

ప్రారంభ సమావేశానికి రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డాక్టర్ జి. పరమేశ్వర హాజరయ్యారు. కర్ణాటక శాసనసభ స్పీకర్ జి.ఎస్. పాటిల్, సీడబ్ల్యూపీ భారత ప్రాంతీయ అధ్యక్షురాలు డాక్టర్ డి. పురందేశ్వరి కూడా పాల్గొన్నారు. వీరితో పాటు కర్ణాటక శాసనమండలి చైర్మన్ సలీం అహ్మద్ సమావేశానికి హాజరయ్యారు.

కర్ణాటక శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్ డాక్టర్ ఉమాశ్రీ, శాసనసభ డిప్యూటీ స్పీకర్ మంకల్ వైద్య కూడా ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ స్థాయిల్లో ప్రజాప్రతినిధులుగా పనిచేస్తున్న మహిళలకు పరస్పర అనుభవాల మార్పిడికి ఈ సదస్సు వేదికగా నిలవనుంది. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం, నాయకత్వ సామర్థ్యాల పెంపు వంటి అంశాలకు ఇందులో ప్రాధాన్యం ఇవ్వనున్నారు.

రెండు రోజుల పాటు జరిగే ఈ ప్రాంతీయ సదస్సులో మహిళా ప్రజాప్రతినిధుల పాత్ర, ప్రజాస్వామ్య సంస్థల్లో వారి భాగస్వామ్యాన్ని మరింత విస్తరించే అంశాలపై చర్చలు కొనసాగనున్నాయి. మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడం, చట్టసభల్లో సముచిత ప్రాతినిధ్యానికి తోడ్పడే మార్గాలను అన్వేషించడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థలను మరింత సమ్మిళితంగా తీర్చిదిద్దడమే ఈ సమావేశం ఉద్దేశంగా ఉంది.

గురుదాస్‌పూర్‌లో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ హత్య..

- **మన్‌కౌర్ బైపాస్ సమీపంలో వినోద్ కుమార్ మృతదేహం**
- **తలలో బుల్లెట్ గాయాన్ని గుర్తించిన పోలీసులు**
- **బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తుల కోసం గాలింపు**
- **'ఆపరేషన్ నూర్' పేరుతో దాడి చేశామంటూ సంస్థ ప్రకటన**

గురుదాస్‌పూర్, నవంబర్ 17 : పంజాబ్‌లోని గురుదాస్‌పూర్‌లో పోలీస్ శాఖలో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ వినోద్ కుమార్ హత్యకు గురయ్యారు. 42 ఏళ్ల ఆయన మృతదేహం ఆదివారం రాత్రి మన్‌కౌర్ బైపాస్ సమీపంలో కనిపించింది. తలలో బుల్లెట్ గాయం ఉండటాన్ని గుర్తించిన పోలీసులు హత్య జరిగినట్లు నిర్ధారించారు. ఈ ఘటనతో స్థానికంగా కలకలం రేగింది. హత్యకు గల కారణాలు, నిందితుల వివరాలపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

ఘటనకు ముందు ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి వినోద్ కుమార్‌కు లిఫ్ట్ ఆఫర్ చేసినట్లు సీసీటీవీ దృశ్యాల్లో కనిపించినట్లు సమాచారం. ఆ తర్వాత ఆయన కనిపించకుండా పోయారు. కొంతసేపటికి బైపాస్ సమీపంలో బుల్లెట్ గాయంతో మృతదేహంగా కనిపించడంతో ఈ దృశ్యాలు దర్యాప్తులో కీలకంగా మారాయి. సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్న పోలీసులు బైక్‌పై వచ్చిన వ్యక్తుల కదలికలను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు.

మరోవైపు 'తెహ్రీక్ఎతాలిబన్ హిందుస్థాన్' అనే సంస్థ ఈ హత్యకు తామే బాధ్యులమంటూ ప్రకటన విడుదల చేసినట్లు సమాచారం. 'ఆపరేషన్ నూర్' పేరుతో దాడికి పాల్పడినట్లు అందులో పేర్కొన్నట్లు తెలుస్తోంది. భవిష్యత్తులో మరిన్ని దాడులు చేస్తామని కూడా హెచ్చరించినట్లు సమాచారం. ఈ ప్రకటన వెలువడటంతో కేసులో ఉగ్రవాద కోణం తెరపైకి వచ్చింది.

అయితే సంస్థ విడుదల చేసిన ప్రకటనలోని నిజానిజాలను పంజాబ్ పోలీసులు ఇంకా ధ్రువీకరించాల్సి ఉంది. కేవలం ప్రకటన ఆధారంగా హత్య వెనుక సంస్థ పాత్రను నిర్ధారించలేని పరిస్థితి నెలకొంది. ప్రకటన చేసిన సంస్థ వివరాలు, దాని వాదనలకు సంబంధించిన ఆధారాలను కూడా దర్యాప్తు అధికారులు పరిశీలించాల్సి ఉంది. మరోవైపు సీసీటీవీ దృశ్యాలు, ఇతర ఆధారాల ఆధారంగా నిందితులను గుర్తించే ప్రయత్నం కొనసాగుతోంది. హెడ్ కానిస్టేబుల్ హత్యకు సంబంధించి అన్ని కోణాల్లో విచారణ చేపట్టినట్లు సమాచారం. వ్యక్తిగత కక్షలు, ఇతర కారణాలతో పాటు ఉగ్రవాద సంబంధాలున్నాయా అనే అంశాన్ని కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు. నిందితులను గుర్తించి అరెస్టు చేసేందుకు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. పోలీసుల అధికారిక దర్యాప్తులో వెల్లడయ్యే వివరాల ఆధారంగానే ఈ హత్య వెనుక అసలు కారణాలు, సంస్థ ప్రకటనలోని వాస్తవాలు స్పష్టమయ్యే అవకాశం ఉంది.

మానవత్వం చాటిన బానోత్ సుందర్ లాల్.. ఉద్యమకారుడి కుటుంబానికి అండ!

- బండ్ల వెంకటాచారి (వెంకన్న) దశదిన కార్యక్రమానికి 50 కిలోల బియ్యం వితరణ
- సహకరించిన షేక్ గౌసుద్దీన్, బీఆర్ఎస్ నాయకులు.. సుందర్ లాల్ ఔదార్యంపై గ్రామస్థుల హర్షం

కారేపల్లి, నవంబర్ 17 (భద్రాద్రి న్యూస్ -- రాములు): ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడమే నిజమైన మానవత్వమని చాటుతూ బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకుడు బానోత్ సుందర్ లాల్ తన ఉదారతను చాటుకున్నారు. సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బండ్ల వెంకటాచారి (వెంకన్న) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో, ఆయన కుటుంబానికి అండగా నిలిచేందుకు ముందుకొచ్చారు. మంగళవారం నిర్వహించిన వెంకటాచారి దశదిన కార్యక్రమం సందర్భంగా తనవంతు సహాయంగా 50 కిలోల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు వితరణగా అందజేశారు.

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగస్వామిగా నిలిచిన ఉద్యమకారుడి కుటుంబం కష్టకాలంలో ఉందని తెలుసుకున్న బానోత్ సుందర్ లాల్ మానవతా దృక్పథంతో స్పందించి ఈ సహాయాన్ని అందించారు. బీఆర్ఎస్ పార్టీ సింగరేణి మండల నాయకులు, కార్యకర్తల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.

కష్టకాలంలో అండగా నిలవడమే నిజమైన సేవ

ఉద్యమకారుల త్యాగాలు, సేవలను గుర్తుంచుకోవడంతో పాటు వారి కుటుంబాలకు ఆపద సమయంలో తోడుగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. వెంకటాచారి కుటుంబానికి కష్ట సమయంలో చేయూత అందించిన బానోత్ సుందర్ లాల్ ఔదార్యాన్ని గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి జిల్లా మైనారిటీ నాయకుడు షేక్ గౌసుద్దీన్, ఖలీల్ ఖాన్, మాదారం గ్రామ మహిళా నాయకురాలు మూడు ఈశ్వరి, భర్మావత్ కోటి, భర్మావత్ భద్రు, రెండో వార్డు సభ్యుడు వేములపల్లి వీరన్న, ఎనిమిదో వార్డు సభ్యుడు అజ్మీరా నర్సింగ్,



వీరన్న, జానయ్య, లాలు, తోహిల్, ప్రసాద్, షేక్ అజారుద్దీన్, షేక్ రోహిన్, షేక్ అబ్దుల్ వహాబ్, షేక్ ముస్తఫా తదితర గ్రామ పెద్దలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోమట్లగూడెం రైతాంగానికి కొత్త భరోసా..

- పీఏసీఎస్ మంజూరుతో పల్లెకు చేరువ కానున్న సహకార సేవలు!
- వైరా నియోజకవర్గానికి ఆరు నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు..
ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో రైతులకు ప్రయోజనం
- సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్ హర్షం..
ఉప ముఖ్యమంత్రి, మంత్రులకు కృతజ్ఞతలు

కారేపల్లి, నవంబర్ 17 (భద్రాద్రి న్యూస్ -- రాములు): కోమట్లగూడెం రైతాంగానికి వ్యవసాయ సహకార సేవలు మరింత చేరువ కానున్నాయి. గ్రామంలో నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) మంజూరు కావడంతో రైతుల చిరకాల అవసరానికి పరిష్కారం లభించే దిశగా అడుగు పడింది. ఈ నిర్ణయం పట్ల సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. రైతుల వ్యవసాయ అవసరాలను గుర్తించి తీసుకున్న ఈ నిర్ణయం గ్రామీణ వ్యవసాయ రంగానికి మరింత బలాన్నిస్తుందని పేర్కొన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవతో నియోజకవర్గానికి ఆరు నూతన వ్యవసాయ సహకార సంఘాలు మంజూరు కావడం రైతాంగానికి శుభపరిణామమని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 240 నూతన సహకార సంఘాల ఏర్పాటులో భాగంగా ఖమ్మం జిల్లాకు 20, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 15 సంఘాలు కేటాయించడం సహకార రంగ విస్తరణకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

గ్రామంలోనే ఎరువులు, విత్తనాలు.. రైతులకు ఎంతో వెసులుబాటు

కోమట్లగూడెంలో పీఏసీఎస్ ఏర్పాటు వల్ల రైతులకు ఎరువులు, విత్తనాలు, ఇతర వ్యవసాయ సహకార సేవలు స్థానికంగానే అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని రంజిత్ కుమార్ తెలిపారు. ఇప్పటివరకు వ్యవసాయ అవసరాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తున్న రైతులకు ఈ నిర్ణయం ఎంతో ఉపశమనం కలిగిస్తుందని అన్నారు. ప్రయాణ ఖర్చులు తగ్గడంతో పాటు సమయం ఆదా అవుతుందని, స్థానికంగా సహకార వ్యవస్థ బలోపేతం కావడం వల్ల రైతులకు మరిన్ని ప్రయోజనాలు చేకూరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

రైతుల పక్షాన నిలిచిన ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు

నియోజకవర్గ రైతాంగ అవసరాలను గుర్తించి నూతన సహకార సంఘాల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు భూక్య రంజిత్ కుమార్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ నిర్ణయానికి సహకరించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులకు



కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన పీఏసీఎస్‌ల ఏర్పాటుతో రైతులకు సహకార సేవలు మరింత చేరువై, వ్యవసాయ రంగం అభివృద్ధికి బాటలు పడతాయని రంజిత్ కుమార్ పేర్కొన్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా సహకార వ్యవస్థను గ్రామస్థాయిలో బలోపేతం చేయడం శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు.

ఉచిత కుట్టు మిషన్ శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి భరోసా

- నాలుగో బ్యాచ్‌లో 29 మందికి శిక్షణ పూర్తి.. సర్టిఫికెట్లు అందజేత
- మారుమూల ప్రాంత మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం అభినందనీయం : చింతూరు సర్పంచ్ తెల్లం సుమలత

వాజేడు నవంబర్ 17 (భద్రాద్రి న్యూస్): మారుమూల గ్రామీణ ప్రాంత మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి, తమ కాళ్లపై తాము నిలబడాలనే లక్ష్యంతో కాపేడు స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం అభినందనీయమని చింతూరు గ్రామ సర్పంచ్ తెల్లం సుమలత అన్నారు. మహిళల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసి, స్వయం ఉపాధి అవకాశాలకు బాటలు వేయడంలో ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అయ్యవారిపేట గ్రామంలో కాపేడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ నాలుగో బ్యాచ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న 29 మంది మహిళలకు సంస్థ డైరెక్టర్ లూర్దురాజ్ ఆదేశాల మేరకు చింతూరు సర్పంచ్ తెల్లం సుమలత చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుమలత మాట్లాడుతూ.. మారుమూల ప్రాంత మహిళలకు ఎలాంటి ఖర్చు లేకుండా కుట్టు మిషన్ శిక్షణ అందించడం సంతోషకరమైన విషయమని అన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శిక్షణ ద్వారా నేర్చుకున్న నైపుణ్యాలతో స్వయం ఉపాధి పొందాలని సూచించారు. కుట్టు మిషన్ నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్న మహిళలకు డబుల్ బెడ్‌రూమ్ వీధిలో ఉచితంగా శిక్షణ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఆసక్తి కలిగిన మహిళలు ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.





కేవలం సర్టిఫికెట్లకే పరిమితం కాకుండా మహిళలకు ఉపాధి మార్గాలు చూపించడమే ఇటువంటి శిక్షణ కార్యక్రమాల అసలైన లక్ష్యమని కార్యక్రమంలో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి కాపేడు స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూర్దురాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చింతూరు మాజీ సర్పంచ్ బుల్లేశ్వరరావు, వెంకటాపురం, వాజేడు మండల కోఆర్డినేటర్ గొంది హనుమంత్, గొంది కామేశ్వరరావు, యానిమేటర్లు స్వరూప, రమాదేవి, దీపిక, సుజల, ఉష, పద్మ, ప్రసాద్‌తో పాటు మహిళా సంఘాల ప్రతినిధులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పాల్వంచ మండలంలో అక్రమ ఇసుక రవాణాకు చెక్..

ట్రాక్టర్ స్వాధీనం, వ్యక్తి అదుపులోకి!

పాల్వంచ, నవంబర్ 17 (భద్రాద్రి న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను పాల్వంచ రూరల్ పోలీసులు మంగళవారం సాయంత్రం పట్టుకున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న వాహనంతో పాటు సుమారు రూ. 4,000 విలువైన ఇసుకను, ట్రాక్టర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

?సంఘటన వివరాలు:

పాల్వంచ రూరల్ పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు.. నవంబర్ 17న సాయంత్రం సుమారు 4:00 గంటల ప్రాంతంలో పోలీసులు సంగం గ్రామ శివారులో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను గుర్తించి ఆపి తనిఖీ చేయగా, దానిని నడుపుతున్న తమ్మల్ల వెంకట దుర్గాప్రసాద్ (30)ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

?పోలీసుల విచారణలో నిందితుడు పలు కీలక విషయాలు వెల్లడించాడు. తన తండ్రి పేరు మీద ఉన్న 'ఐషర్ 480' (EICHER 480) ట్రాక్టర్‌పై దంతలబోర గ్రామ శివారులోని ముర్రేడు వాగు నుంచి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా ట్రాలీలో నింపుకున్నట్లు తెలిపాడు. ఆ ఇసుకను పాల్వంచ ప్రాంతానికి తీసుకువచ్చి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు నిందితుడు అంగీకరించాడు.

స్వాధీనం చేసుకున్న నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, పంచుల సమక్షంలో ఇసుకతో కూడిన ట్రాక్టర్ మరియు ట్రాలీని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై చట్టరీత్యా తదుపరి చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

పోలీసుల హెచ్చరిక: ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు జరపడం, రవాణా చేయడం లేదా విక్రయాలకు





పాల్పడటం చట్టరీత్యా నేరమని పాల్వంచ రూరల్ పోలీసులు హెచ్చరించారు. సహజ వనరులను దోచుకునే వారిపై, నిబంధనలను ఉల్లంఘించే వారిపై భవిష్యత్తులోనూ ఉక్కుపాదం మోపుతామని, కఠిన చర్యలు తీసుకుంటామని వారు స్పష్టం చేశారు.

చదువుకున్న ప్రభుత్వ పాఠశాలకే హెడ్మాస్టర్ గా గౌరవం

- అర్ధకలి నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగిన అక్షర యోధుడు కృపాబాలానందం.
- ప్రభుత్వ హాస్టల్ వసతి తెలుగు మీడియం విద్యార్థికి చదువే వజ్రాయుధం.
- వేలాదిమంది విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ప్రధానోపాధ్యాయులు చల్లగాని.
- స్ఫూర్తినిస్తున్న గురువులకే గురువు చల్లగాని కృపాబాలానందం విజయప్రస్థానం.
- ఈనెల 29న శాంతినగర్ స్కూల్ శతాబ్ది వేడుకలకు సన్నాహాలు.











కోదాడ, నవంబర్ 17, (భద్రాద్రి న్యూస్):
చదువును వజ్రాయుధంగా చేసుకుని పేదరికాన్ని, అర్ధకలిని విద్యతో జయించి తాను చదువుకున్న ప్రభుత్వ పాఠశాలకే హెడ్మాస్టర్ గా బాధ్యతలు నిర్వహించే అరుదైన గౌరవం సొంతం చేసుకున్న శాంతినగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లగాని కృపాబాలానందం విజయ ప్రస్థానం అందరికీ స్ఫూర్తినిస్తున్నది. అర్ధకలితో పెరిగిన బాల్యం తనను బలహీనుడిని చేయలేదు.అది తనలో పోరాడే శక్తిని పెంచింది. పేదరికం తనకు అవకాశాల విలువను నేర్పింది. విద్య తనకు దిశను చూపింది. తన గురువులు
తనకు జ్ఞాన విలువను నేర్పారు. తన తోటి సహచరులు , విద్యార్థులు తనకు ఓర్పును నేర్పారు. ఉపాధ్యాయ వృత్తి తనకు సేవాభావాన్ని నేర్పింది. ప్రధానోపాధ్యాయ బాధ్యత తనకు నాయకత్వం అంటే అధికారం కాదని, బాధ్యత ,సేవ అని నేర్పింది. గోవిందాపురం గ్రామంలో పేద కుటుంబంలో పుట్టిన కృపాబాలానందం
తల్లిదండ్రులు నీలమ్మ ఆంథోని ల సూచనలతో అమ్మమ్మ వాళ్ళ ఊరిలో ప్రాథమిక విద్యను అభ్యసించి ప్రభుత్వ వసతి గృహంలో అర్ధకలితో చదివి తన విద్యా ప్రయాణాన్ని కొనసాగించి 1999లో ఉపాధ్యాయుడిగా తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన కృపాబాలానందం వేలాది విద్యార్థులకు సాంఘికశాస్త్రాన్ని బోధించారు. ఎన్సిసి ఆఫీసర్గా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంచిన గురువు కృపాబాలానందం అదనపు తరగతులతో విద్యార్థుల ఫలితాల కోసం శ్రమించి చివరకు తాను చదివిన జి హెచ్ ఎస్ శాంతినగర్ పాఠశాలకే ప్రధానోపాధ్యాయుడిగా సేవ చేసే అదృష్టాన్ని పొందిన వ్యక్తిగా అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు.

పేదరికాన్ని జయించి అంచలంచెలుగా ఎదిగి హెడ్మాస్టర్ గా గౌరవం.

చల్లగాని కృపాబాలానందం
1వ తరగతి నుంచి 3వ తరగతి వరకు ప్రాథమిక పాఠశాల తుమ్మలపల్లిలో , 4, 5 తరగతులను



ఖమ్మం కేవీఎం పాఠశాల హాస్టల్ లో ఉండి చదివారు. 6, 7 తరగతులను ఖమ్మం నిజాంపేటలోని జేబీఎస్ పాఠశాలలో ,8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు శాంతినగర్ హై స్కూల్లో ప్రభుత్వ వసతిగృహంలో ఉండి పూర్తి చేశారు. ఇంటర్ విద్యను నయాబజార్ కళాశాలలో, మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి ఎ విద్యను, నిజాంబాద్ గిరిరాజ్ పీజీ కళాశాలలో ఎంఏ ఎకనామిక్స్ ను , అనంతరం ఏకశిలా కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, జనగాంలో బీ.ఎడ్ విద్యను, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఐఏఎస్ఇ కళాశాలలో ఎం . ఎడ్ కోర్సును అనంతరం ఎంఏ సోషియాలజీ కోర్సును పూర్తి చేశారు.. 1998లో చంద్రుగొండ మండలం అన్నపురెడ్డిపల్లి దగ్గర లోని తొట్టిపంపులో ఎస్జీటీగా గా నియామకం పొంది అనంతరం ఉద్యోగానికి రాజీనామా చేసి, 1999లో ఏపీపీఎస్సీ ద్వారా స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ గా ఎంపికయ్యారు. ఆ తరువాత
1999న జిహెచ్ఎస్ చుంచుపల్లి, కొత్తగూడెంలో స్కూల్ అసిస్టెంట్ సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడిగా నా తొలి నియామకం జరిగింది. అక్కడ 2009 వరకు విధులు నిర్వహించారు.
ఉపాధ్యాయుడిగా నియామకమైన నాటి నుంచే బోధనతో పాటు ఉపాధ్యాయుల శిక్షణ, విద్యార్థులకు మెరుగైన అభ్యసన పద్ధతులను పరిచయం చేయడంపై దృష్టి పెట్టారు.
2009న జిహెచ్ ఎస్ ఎన్ఎస్సీ కాలనీ, ఖమ్మంలో విధుల్లో చేరి 2018 వరకు పనిచేశారు.
సాంఘికశాస్త్రాన్ని విద్యార్థులకు సులభంగా, ఆసక్తికరంగా, జీవితానికి అన్వయించుకునేలా బోధించడానికి ఎల్లప్పుడూ ప్రయత్నించారు.
ఎన్ ఎస్ కాలనీ హై స్కూల్లో సోషల్ టీచర్ గా, ఎన్సిసి టీచర్ గా, ఖమ్మం
రిక్కాబ్ బజార్ నందు 2023 వరకు సేవలందించారు.
2023లోనే ఖమ్మం శాంతినగర్ హైస్కూల్లో సోషల్ టీచర్ గా , మ్యాప్ పాయింటింగ్ నిపుణుడిగా వేలాదిమంది విద్యార్థులను తీర్చిదిద్దారు. గత 28 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో తిరుగులేని శక్తిగా రాణించిన కృపాబాలానందం గతేడాది నుంచి

తాను చదువుకున్న శాంతినగర్ హై స్కూల్ కే హెడ్మాస్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 1927లో శాంతినగర్ పాఠశాలను ప్రారంభించి ఇప్పటికి వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈనెల 29వ తేదీన హెడ్మాస్టర్ కృపబాలానందం ఉపాధ్యాయుల, పూర్వ విద్యార్థుల సమిష్టి కృషితో శతాబ్ది ఉత్సవాలను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.కృపాబాలానందం ఉపాధ్యాయ సేవకు గుర్తింపుగా 2014 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం, అదేవిధంగా 2026లో ఉత్తమ ఫలితాలు సాధించడం, విద్యార్థుల నమోదు లక్ష్యాన్ని మించి పెంచడం వంటి అంశాల ఆధారంగా జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా ఎంపిక కావడం తన సేవా ప్రయాణంలో మరో ముఖ్యమైన మైలురాయి.
జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా, మ్యాప్ పాయింటింగ్ రిసోర్స్ పర్సన్ గా, ఎన్సిసి ఆఫీసర్గా, రచయితగా, కాంప్లెక్స్ హెచ్ఎం గా , గాంధీ గ్లోబల్, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, జిల్లాస్థాయి ఉత్తమ హెడ్మాస్టర్ పురస్కారం అందుకున్న చల్లగాని కృపాబాలానందం తాను చదువుకున్న పాఠశాలకే హెడ్మాస్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తూ శాంతినగర్ స్కూల్ శతాబ్ది ఉత్సవాల నిర్వహణ బాధ్యతలు సమిష్టి సహకారంతో నిర్వహించేందుకు సర్వశక్తులతో కృషి చేస్తున్నారు.

కరువాలో రూ.9.07 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం



- ఆరు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన ముఖ్యమంత్రి
- లఖన్‌పూర్ తాగునీటి పథకానికి ప్రారంభం
- జమ్మూ కశ్మీర్‌కు ముఖద్వారంగా కరువాకు ప్రాధాన్యం
- స్థానిక ఉపాధి, యువత నైపుణ్యాభివృద్ధికి కొత్త పారిశ్రామిక విధానం

కరువా, నవంబర్ 17
జమ్మూకశ్మీర్‌లోని కరువా ప్రాంతంలో ముఖ్యమంత్రి పర్యటించి రూ.9.07 కోట్ల విలువైన ఆరు అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. వీటిలో లఖన్‌పూర్ తాగునీటి సరఫరా పథకాన్ని ప్రారంభించడంతోపాటు మరో ఐదు ప్రజాప్రయోజన పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రాంతంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ జమ్మూ కశ్మీర్‌కు కరువా ముఖద్వారంగా ఉందని పేర్కొన్నారు. ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలను విస్తరించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు.
రాబోయే నూతన పారిశ్రామిక విధానంలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రధానంగా దృష్టి సారించనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతలో నైపుణ్యాలను పెంపొందించే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. దీనివల్ల జమ్మూ కశ్మీర్ యువతకు మరిన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని వివరించారు.
కరువా ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించినట్లు సభలో ప్రస్తావించారు. తాగునీటి సరఫరా పథకంతో పాటు ఇతర ప్రజాప్రయోజన పనులు స్థానికులకు ఉపయోగపడనున్నాయి. ఈ ప్రాజెక్టుల అమలుతో ప్రాంతీయ అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి సురీందర్ చౌధరి, మంత్రి జావెద్ దార్, ముఖ్యమంత్రి సలహాదారు నాసిర్ సోగామి, కరువా ఎమ్మెల్యే డాక్టర్ భరత్ భూషణ్ పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు.

క్వాడ్ సదస్సులో పాల్గొన్న ప్రధాని మోదీ



- మనీలాలో ఏడో క్వాడ్ నేతల శిఖరాగ్ర సమావేశం
- అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా నేతలతో సమావేశం
- ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, సౌభాగ్యానికి ఉమ్మడి కృషి
- 2027లో ముంబైలో తొలి క్వాడ్ వ్యాపార నేతల వేదిక

మనీలాలో, నవంబర్ 17
: మనీలాలో జరిగిన ఏడో క్వాడ్ నేతల శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, జపాన్ ప్రధాని సనాయే తకాయిచి, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో కలిసి సమావేశానికి హాజరయ్యారు. ఇండోపసిఫిక్ ప్రాంతంలో శాంతి, భద్రత, ఆర్థికాభివృద్ధికి సంబంధించిన అంశాలపై నేతలు చర్చించారు. క్వాడ్ భాగస్వామ్యాన్ని నిర్మాణాత్మకంగా, విశ్వసనీయంగా ముందుకు తీసుకెళ్లేందుకు భారత్ కట్టుబడి ఉందని మోదీ స్పష్టం చేశారు.ప్రాంతీయంగా శాంతి,సౌభాగ్యం, స్థిరత్వాన్ని పెంపొందించడంలో నాలుగు దేశాల సహకారం కీలకమని పేర్కొన్నారు. పరస్పర విశ్వాసంతో ఉమ్మడి లక్ష్యాల సాధనకు కృషి చేయాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. సముద్ర భద్రత, ఆర్థిక భద్రత, కీలక సాంకేతిక పరిజ్ఞానాలు, విపత్తుల సమయంలో స్పందన వంటి రంగాల్లో సహకారాన్ని విస్తరించడంపై సమావేశంలో దృష్టి సారించారు. ఇండోపసిఫిక్ ప్రాంత దేశాలకు ప్రయోజనం చేకూర్చేలా ఈ రంగాల్లో సమన్వయంతో ముందుకు సాగాలని మోదీ ఆకాంక్షించారు. ప్రాంతీయ సవాళ్లను ఎదుర్కోవడంలో ఉమ్మడి కార్యాచరణకు ప్రాధాన్యం ఇచ్చారు.
ఈ సందర్భంగా 2027లో ముంబైలో తొలి క్వాడ్ వ్యాపార నేతల వేదికను నిర్వహించనున్నట్లు ప్రధాని ప్రకటించారు. నాలుగు దేశాల వ్యాపార రంగ ప్రముఖులు ఒకచోట చేరి పరస్పర సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు ఈ వేదిక అవకాశం కల్పించనుంది. ఆర్థిక సహకారాన్ని మరింత విస్తరించడంలో వ్యాపార రంగ భాగస్వామ్యం కీలకంగా నిలవనుంది. క్వాడ్ భవిష్యత్తు పాత్రపై మోదీ తన అభిప్రాయాన్ని వెల్లడించారు. అభివృద్ధి ప్రయాణంలో భాగస్వామిగా, సంక్షోభ సమయాల్లో మిత్రుడిగా, భవిష్యత్తుపై విశ్వాసాన్ని కలిగించే వేదికగా క్వాడ్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఇండోపసిఫిక్ ప్రాంతంలో ఉమ్మడి ప్రయోజనాలను కాపాడుతూ శాంతి, అభివృద్ధి దిశగా నాలుగు దేశాలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

మావోయిస్టుల ఆయుధ డంపులపై పోలీసుల మెరుపుదాడి?

- పూసుగుప్ప అటవీ ప్రాంతంలో మూడు భారీ డంపులు పట్టివేత
- ఒకేసారి 280 బీజీఎల్స్ స్వాధీనం..
- లొంగిపోయిన మావోయిస్టుల సమాచారంతో పోలీసుల వ్యూహాత్మక ఆపరేషన్
- మావోయిస్టుల ఆయుధ నిల్వలకు గట్టి దెబ్బ.. పోలీసుల నిఘా, చాకచక్యానికి నిదర్శనం

చర్ల, నవంబర్ 17 (భద్రాద్రి న్యూస్):
మావోయిస్టుల కదలికలకు చెక్ పెట్టడమే లక్ష్యంగా పోలీసులు చేపట్టిన కూంబింగ్ ఆపరేషన్‌లో భారీ విజయం సాధించారు. తెలంగాణ--ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లో, చర్ల మండలానికి కూతవేటు దూరంలో ఉన్న పూసుగుప్ప సమీప అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు చెందిన మూడు భారీ డంపులను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ డంపుల్లో ఏకంగా 280 బీజీఎల్స్ లభించడం పోలీసు వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవల పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టులు అందించిన కీలక సమాచారం ఆధారంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు ప్రత్యేక వ్యూహంతో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. చర్ల పోలీసులు, జిల్లా పోలీసు బృందాలు సమన్వయంతో అటవీ ప్రాంతాన్ని జల్లెడ పట్టాయి. అనుమానిత ప్రాంతాల్లో పకడ్బందీగా గాలింపు చర్యలు చేపట్టి, మావోయిస్టులు రహస్యంగా దాచిన మూడు భారీ డంపులను గుర్తించడంలో విజయం సాధించాయి.

పోలీసుల వ్యూహానికి చిక్కిన మావోయిస్టుల రహస్య నిల్వలు

అడవులను అడ్డాగా చేసుకొని రహస్య ప్రాంతాల్లో ఆయుధాలు, పేలుడు సామగ్రిని నిల్వ ఉంచుతున్న మావోయిస్టుల వ్యూహాలకు పోలీసుల పక్కా నిఘా గట్టి సమాధానమిచ్చింది. లొంగిపోయిన మావోయిస్టుల నుంచి సేకరించిన



సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రణాళికాబద్ధంగా ఆపరేషన్ నిర్వహించడం ద్వారా పోలీసులు కీలకమైన ఆయుధ నిల్వలను వెలికితీశారు. మూడు డంపుల్లో మొత్తం 280 బీజీఎల్స్‌ను గుర్తించి స్వాధీనం చేసుకోవడం ఈ ఆపరేషన్‌లో ప్రధాన విజయంగా నిలిచింది.

పోలీసుల అప్రమత్తతకు నిదర్శనం.. ఎస్పీ అభినందనలు

ఈ భారీ డంపుల స్వాధీనానికి సంబంధించిన వివరాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. లొంగిపోయిన మావోయిస్టులు ఇచ్చిన



సమాచారాన్ని ఆధారంగా చేసుకొని ప్రత్యేక కూంబింగ్ ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు. మూడు భారీ డంపులను గుర్తించి, వాటిలో 280 బీజీఎల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బంది చూపిన అప్రమత్తత, సమన్వయం, విధి నిర్వహణ పట్ల ఎస్పీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

సరిహద్దు అటవీ ప్రాంతంలో పోలీసుల నిఘా పటిష్టం

తెలంగాణ--ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలు, రహస్య ఆయుధ నిల్వలపై పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారు. ప్రజల భద్రతకు విఘాతం కలిగించే కార్యకలాపాలను అడ్డుకోవడంలో భాగంగా పోలీసులు చేపడుతున్న కూంబింగ్ చర్యలు ప్రాధాన్యత సంతరించుకుంటున్నాయి. తాజా ఆపరేషన్‌లో మూడు భారీ డంపులు పట్టుబడటం మావోయిస్టుల ఆయుధ నిల్వలకు గట్టి ఎదురుదెబ్బగా భావిస్తున్నారు. ఈ విలేకరుల సమావేశంలో భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్, చర్ల సీఐ రాజు వర్మ, ఎస్సై నర్సిరెడ్డి, సీఆర్పీఎఫ్ అధికారులు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.